ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 60 | శనివారం 29 నవంబర్ 2025 | పేజీలు -10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

## అమరావతి నిర్మాణం ఒక యజ్ఞం




- అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం
- రాజధాని నిర్మించిడం మూమూలు విషయం కాదు
- రాజధానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం
- రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష
- అమరావతిలో పలు బ్యాంకులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ శంకుస్థాపన

**అమరావతి, నవంబర్ 28 :**

రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటిది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫ్లై÷నాన్షియల్ డిస్టిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం అని నిర్మల అన్నారు.రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తునపెరుగుతున్నాయి.రైతులు దేశానికి (మిగతా 2లో)

## మోడీ అండతోనే రాజధాని



- కేంద్ర ఆర్థికమంత్రి పనితీరు అద్భుతం ..
- గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని పనులు..
- బ్యాంకింగ్ రంగ సంస్థల రాకతో ఆర్థిక పరిపుష్టి..
- వేలాదిమందికి ఉద్యోగావకాశాలు..
- రాయలసీమకు వృధాజలాలు తరలిస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**అమరావతి, నవంబర్ 28 :**

గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన అమరావతి రాజధాని పనుల్ని ప్రధాని మోదీ పునఃప్రారంభించారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాలను త్యాగం చేసిన రైతులకు ధన్యవాదాలు. ప్రపంచంలో స్ఫూర్తిదాయకమైన ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల పొందిన ప్రాంతం అమరావతి అని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లను రాజధాని పునర్నిర్మాణానికి కేటాయించారు. రూ.1,334 కోట్లతో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకం. బ్యాంకులు, బీమా కంపెనీల ఏర్పాటుతో 6,556 మందికి ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. ఫైనాన్షియల్ డిస్టిక్ట్ పేరిట బ్యాంకులు, ఆర్థిక సంస్థల కోసం అమరావతిలో స్థలం కేటాయించాం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఆప్కాబ్, నాబార్డ్, (మిగతా 2లో)

## అభివృద్ధే లక్ష్యం

### ఆర్థిక సంస్థలు ఒకేచోటకు రావడం శుభపరిణామం

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి

**అమరావతి, నవంబర్ 28 :**



పరుగులు తీస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్టిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభసూచికం అన్నారు. బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట (మిగతా 2లో)

## దోషులకు శిక్ష పడాలి

### టిటిడి మాజీచైర్మెన్ వైవీ సుబ్బారెడ్డి



**విజయవాడ, నవంబర్ 28 :**

పరకామణి కేసులో సీఐడీ విచారణకు మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. రెండు రోజుల క్రితం నాటి ఈవో ధర్మారెడ్డి, సీ.ఎస్.వో నరసింహ కిషోర్లను విచారించిన సీఐడీ అధికారులు.. ఇవాళ వైవీ సుబ్బారెడ్డి స్టేట్మెంట్ను రికార్డ్ చేశారు. విచారణ అనంతరం వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి అక్రమాలపై సమగ్రంగా విచారణ జరిపించాలని కోరారని తెలిపారు. గంటన్నరపాటు జరిగిన విచారణలో సీఐడీ అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చానన్నారు.మనోభావాలకు సంబంధించి ఇష్యూను పొలిటికల్ (మిగతా 2లో)

### అయ్యప్ప భక్తులకు శుభవార్త ఇరుముడితో విమాన ప్రయాణానికి అనుమతి



2లో

## ఉడుపి ప్రజలతో విడదీయరాని బంధం

### లక్ష కంఠ భగవద్గీత పఠనంలో మోడీ

**బెంగుళూరు, నవంబర్ 28 :**



ఉడుపి రావడం తనకు చాలా ప్రత్యేకమైంది అని ప్రధాని మోడీ అన్నారు. కర్ణాటకలోని ఉడుపిలో మోడీ పర్యటించారు. అంతకముందు భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపుల నుంచి ప్రజలు పూల వర్షం కురిపించారు. అనంతరం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠానికి వచ్చారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొన్నారు. జగద్గురు శ్రీ శ్రీ సుగుణెలింద్ర తీర్థ స్వామీజీ విశ్వగీత పర్యాయ.. ప్రధాని మోడీని సత్కరించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఉడుపి జనసంఘ్, భారతీయ జనతా పార్టీకి సుపరిపాలన నమునాకు కర్మభూమిగా పేర్కొన్నారు. 1968లో ఉడుపి ప్రజలు జనసంఘ్ నుంచి వీఎస్.ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకున్నారని గుర్తుచేశారు. ఉడుపిలో కొత్త పాలనకు ప్రజలు పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, సన్యాసులు, పండితులు,వివిధ రంగాలకు చెందిన పౌరులతో భగవత్ గీతను ఏకగ్రీవంగా పారాయణం చేయించారు. ఇక ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లలు దగ్గర నుంచి చిత్రాలను సేకరించాలని భద్రతా సిబ్బందిని, పోలీసు సిబ్బందిని మోడీ కోరారు.

## అమరావతి నిర్మాణం వెనుక రైతుల త్యాగం

### వైసిపి విధ్వంసక ధోరణితో రైతుల మృతి

### విశాఖ ప్యాలెస్ కట్టుకుని ఊరేగాలనుకున్న జగన్

### మూడు రాజధానుల డ్రామాతో ఒక్క ఇటుకా పేర్చలేదు

### కార్యక్రమంలో మంత్రి లోకేశ్ విమర్శలు

**అమరావతి, నవంబర్ 28 :**



దేవతల రాజధాని.. రైతుల త్యాగం.. అమరావతి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో బ్యాంకుల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేయాలని చూసిందని ఆరోపించారు. మూడు రాజధానులని చెప్పి ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. ఒక్క వ్యక్తి నివాసానికి రూ.700 కోట్లు పెట్టి విశాఖలో ప్యాలెస్ కట్టారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జై అమరావతి నినాదంతో ముందుకెళ్లామన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని అని ఆనాడు పోరాటం చేశామన్నారు. జై అమరావతి అన్నందుకు రైతులపై కేసులు పెట్టారు అని తెలిపారు. 1631 రోజులు అమరావతి ఉద్యమం నడిచింది. 270 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం చూశాం. సుమారుగా 3 వేల మంది రైతులపై ఆనాడు కేసులు పెట్టారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా రైతులు భూములు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి పనులు వేగంగా సాగుతున్నాయి. స్త్రీ శక్తి అంటే నాకు గుర్తొచ్చే మొదటి వ్యక్తి నిర్మలా సీతారామన్. ఆమె పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులకు సరైన సమాధానం చెబుతారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఆమె జీవితం మనకు ఒక పాఠం అని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్ లో నిర్మాణాలు (మిగతా 2లో)

## అధికమవుతున్న ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ..రాహుల్

### మోడీపై మరోమారు రాహుల్ విమర్శలు

### పార్లమెంటులో చర్చిస్తామని వెల్లడి



**న్యూ ఢిల్లీ, నవంబర్ 28 :**

దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నగర వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, పిల్లల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. అనేక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇక ప్రజలు బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వాతావరణం మరింత దారుణంగా తయారైంది.ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఢిల్లీ వాసులు కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఢిల్లీలో జీవించలేక పోతున్నామని వాపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలో అత్యవసర ఆరోగ్య పరిస్థితిని విధించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ కాలుష్యంపై చర్చ జరగాల్సిందేనని కోరారు. నేను కలిసిన ప్రతి తల్లి నాకు ఒకటే చెప్పారు. బిడ్డలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్నారని. నీరసించి పోవడమే కాకండా భయపడు తున్నారని చెప్పారు. ఆందోళనగా ఉంటున్నారని వాపోయారు. మోడీ జీ.. భారతదేశ పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మీరెలా మౌనంగా ఉండగల్గుతున్నారు? మీ ప్రభుత్వానికి ఎందుకు అత్యవసర ప్రణాళిక లేదు. జవాబుదారీతనం లేదా? అంటూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఆరోగ్య అత్యవసంపరిస్థితిని పరిష్కరించడానికి దేశానికి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరమన్నారు. మన పిల్లలు స్వచ్ఛమైన గాలికి అర్హులు- సాకులు, పరధ్యానాలు కాదని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చ జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. డిసెంబర్ 1 నుంచే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. నవంబర్ 30న ఆల్ పార్టీ మీటింగ్ జరగనుంది.

## దిత్వా తుఫానుతో అప్రమత్తం

### కలెక్టర్లు, ఎస్పీలకు హెూంమంత్రి ఆదేశం

**అమరావతి, నవంబర్ 28 :**



'దిత్వా' తుపాను నేపథ్యంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావం ఎక్కువగా చూపే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు హోంమంత్రి అనిత ఆదే శాలు జారీ చేశారు. శని, ఆదివారాల్లో వచ్చే భారీ వర్షాలతో అనుక్షణం అప్ర మత్తంగా ఉండాలని తెలి పారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందు బాటులో ఉండాలన్నారు.ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని సూచించారు. ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని తెలిపారు. జిల్లాలు, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాన్ ఏర్పడింది. ప్రస్తుతానికి ఇది ట్రింకోమలీకి 80 కి.మీ, పుదుచ్చేరికి 480 కి.మీ, చెన్నైకి 580 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో 8 కి.మీ వేగంతో తుపాన్ కదిలింది. ఆదివారానికి నైరుతి బంగాళాఖాతం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరుకునే అవకాశం (మిగతా 2లో)

# అమరావతి నిర్మాణం ఒక యజ్ఞం

(మొదటి పేజి (తరువాయి)



పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్‌లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని ఆమె అన్నారు.

# మోడీ అండతోనే రాజధాని

(మొదటి పేజి (తరువాయి)

న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లు వచ్చాయని అన్నారు. సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను అద్భుతంగా నిర్మించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రులు. మన దేశానికి కూడా మహిళా ఆర్థిక మంత్రే ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. దేశాన్ని ప్రధాన మంత్రి అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే... ఆర్థికమంత్రి ఆదేస్థాయిలో సహకరిస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ పెరగటంతో పాటు సామాన్యులకూ లబ్ది కలిగిందని బాబు అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ ఓ కాస్మోస్ ప్లానెటోరియం నిర్మాణానికి ఒప్పందం జరిగింది. ప్లానెటోరియం ఏర్పాటు చేసేందుకు అమరావతిలో స్థలం కూడా కేటాయించాం. ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థ, గతంలో విభజన వల్ల జరిగిన నష్టాల నుంచి ఇప్పుడే గాడిన పడుతున్నాం. ఇంకా ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సాధించగలం అన్న విశ్వాసం మాకు ఉంది. త్వరలోనే సీడ్ యాక్సెస్ రహదారి కూడా పూర్తి అవుతుంది. 2028 కల్లా నిర్మాణాలు పూర్తి అవుతాయి. 7 జాతీయ రహదారులు, రైల్వేలైన్లు అమరావతికి కనెక్టు అవుతాయి. అమరావతి పూర్తిగా గ్రీన్, బ్లూ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భారతదేశం గర్వపడేలా అమరావతిని నిర్మాణం చేస్తాం. విట్,ఎస్ఆర్ఎం, బిట్స్ పిలానీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు అమరావతికి వచ్చాయి. క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటర్ కూడా ఏర్పాటు చేయబోతున్నాం. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ద్వారా ఆర్థిక లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగేలా ప్రణాళిక చేశాం. 2047కి భారత్ అగ్రస్థానంలో ఉంటుంది. అందులో ఏపీది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆశ వదులుకున్న పోలవరాన్ని మళ్లీ రీస్ట్రక్చర్ చేసేందుకు కేంద్రం సహకరించింది. రూ.400 కోట్లతో కట్టిన డయాఫ్రాం వాల్ ధ్వంసం అయితే మళ్లీ రూ.1,000 కోట్లు ఇచ్చి డయాఫ్రాం వాల్ నిర్మాణం చేసేందుకు నిధులిచ్చారు. 2027 నాటికి పోలవరం




పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అలాగే 2028 నాటికి కూడా అమరావతి నిర్మాణాలు పూర్తి అవుతాయి. పరిశ్రమలు రాకుండా పారిపోయిన ఏపీకి మళ్లీ కూటమిపై భరోసాతో పెట్టుబడులు వస్తున్నాయి. రూ.1.37లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ విశాఖకు వస్తోంది. గోదావరి, కృష్ణా నదుల నుంచి వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో వృధాగా కలుస్తున్నాయి.పోలవరం నుంచి నల్లమల సాగర్ లింక్ ద్వారా నీళ్లు తీసుకెళ్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలు వాడుకుని దేశసంపద పెంచేలా రాయలసీమకు నీళ్లు పారించాలని భావిస్తున్నాం అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి ఆదుకోవాలని ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దటంలో ఈ నీరు కీలకం అవుతుంది. ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. పూర్వోదయ ప్రాజెక్టు కింద ఉదారంగా నిధులు ఇస్తే రాయలసీమ, ఉత్తరాంధ్ర, మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి అవుతాయి. కేంద్ర సహకారం వల్ల చాలా వరకూ రాష్ట్రం రికవర్ అవుతోంది. నిలదొక్కుకుని దేశప్రగతికి, సంపదకు బ్యాక్ బోన్ గా ఏపీ నిలబడుతుందని హామీ ఇస్తున్నాను. కేంద్ర సహకారంతో అమరావతి అన్ స్టాపబుల్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఐసియూలో ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ లాంటిది

## అమ్మలాగే ఆర్థిక మంత్రి అవసరం మేరకు కేటాయింపులు

## చంద్రబాబు కాఠిన్యం కూడా అభివృద్ధికి దోహదం

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

**అమరావతి, నవంబర్ 28 :**

రాజధాని బ్యాకుల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..గత పాలకుల వల్ల ఐసీయూలో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్రం ఆక్సిజన్ అందించిందన్నారు. దీనికి రాష్ట్ర ప్రజల తరపున కేంద్రానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాం.బ్యాంకుల ప్రధాన కార్యాలయాలతో దేశ ఆర్థిక వ్యవస్థ అంతా ఏపీకి వచ్చినట్టు ఉంది. ఆర్థిక వనరుల విషయంలో ఆమె కాస్త కఠినంగానే ఉంటారు. మన ఇంట్లో అమ్మలాగే ఎప్పుడు ఏది అవసరమో, అప్పుడే నిధులు ఇస్తారు. ఇంత పెద్ద భారతదేశంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను నిర్వహించటం మాటలు కాదు. మా రాజకీయ హెడ్ మాస్టర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఫలితాలు సాధించే విషయంలో కఠినంగానే ఉంటారు. అందుకే ప్రతిఫలాలు ప్రజలకు అందిస్తున్నారని పయ్యావుల అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ కు ఇంధనం-ధనమే. వందేభారత్ రైళ్లు, డిఫెన్స్ సెక్టార్, విద్య, వైద్య రంగాల్లో నిధుల కేటాయింపు పెరుగుతోంది.దేశం గుర్తు పెట్టుకునేలా కేంద్ర ఆర్థిక మంత్రి సేవలు అందిస్తున్నారు.జీఎస్టీ సంస్కరణల ప్రకటించినప్పుడు అత్యంత వేగంగా దానిని దేశవ్యాప్తంగా అమలు చేయటం ఆశ్చర్యపరిచింది.పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి, విశాఖ ఉక్కుకు ఆర్థిక సహకారం కేంద్రం అందిస్తోందనిఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు . కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 8 మార్లు ఆర్థిక మంత్రిగా బ్జడెట్లు ప్రవేశపెట్టిన చరిత్ర సాధించారు నిర్మలా సీతారామన్. పబ్లిక్ సెక్టార్ బ్యాంకులను విలీనం చేసి ఖాయిలా ప్రమాదం నుంచి వాటిని కాపాడారు ఆమె. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారికి నిర్మలాసీతారామన్ స్ఫూర్తి.




34 వేల ఎకరాలను రైతులు రాజధాని కోసం త్యాగం చేశారు. అమరావతి అంటే ఆంధ్రుల ఆత్మవిశ్వాసం, రాష్ట్ర భవిష్యత్ కల అన్నారు. రాజధానిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ , ముఖ్యమంత్రి చంద్రబాబు. మొత్తం 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు. ఆయా బ్యాంకుల చైర్మన్లు, సీఎండీలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వలసలు ఇక నిషేధం.. ట్రంప్

**వాషింగ్టన్, నవంబర్ 28 :**

అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పేద దేశాల నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు, వలసదారులకు అన్నిరకాల ప్రభుత్వ సబ్సిడీలు, ఫెడరల్ బెనిఫిట్స్‌ను కూడా నిలివేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అమెరికా సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ.. మన ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోంది. అందుకే.. అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా.. థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దు చేయనున్నట్లు తెలిపారు. అమెరికాకు ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తాం. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తాం అని అన్నారు. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, మన భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తాం. తిరోగమన వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలం అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. శ్వేత సౌధానికి రెండు బ్లాకుల దూరంలో బుధవారం మధ్యాహ్నం అమెరికా కాలమానం ప్రకారం కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నేషనల్ గార్డ్‌కు చెందిన ఓ సభ్యురాలు ప్రాణాలు కోల్పోగా.. మరొకరు గాయపడ్డారు. నిందితుడిని



అఫ్గాన్‌కు చెందిన రెహ్మానుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. సీఐఏ మద్దతు ఉన్న అఫ్గాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. అఫ్గాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌ను అధికారులు సమీక్షించనున్నారు. పేద, అభివృద్ధి అంతగా లేని దేశాలను థర్డ్ వరల్డ్ కంట్రీస్‌గా పిలిచేవారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని అనేక దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వీటిని తక్కువ ఆదాయం కలిగిన దేశాలుగా పేర్కొంటున్నారు. దక్షిణ సూడాన్, సోమాలియా, నైగర్, బుర్కినా ఫాసో, బురుండి, ఆఫ్గనిస్థాన్ మడగాస్కర్, ఇథియోపియా, లైబీరియా, పాకిస్థాన్, సిరియా, ఉగాండా వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. దీంతో ఇప్పటికే అక్కడ నివాసం ఉంటున్న వారిని వెనక్కి పంపడం ఖాయమని తెలుస్తోంది

# నిబంధనల మార్పుపై స్పందించని కేంద్రం

**గుంటూరు, నవంబర్ 28 :**

పత్తి కొనుగోలుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన నిబంధనలు సడలించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఇప్పటి వరకు సానుకూల స్పందన రాలేదు. కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో రైతులకు సంబంధించి అనేక విజ్ఞప్తులు చేసినా ఫలితం కనిపించడం లేదు. ఈ ఏడాది మార్చిలోనే మిర్చి రైతులకు సాయం అందిస్తామని చెప్పిన కేంద్రం ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదు. ధరలు తగ్గి ఒక్కో రైతు సగటున రూ.లక్ష వరకు నష్టపోయారు. కానీ, ఇటీవల గుంటూరు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాత్రం రాష్ట్రంలో మిర్చి రైతులను ఆదుకున్నామని గొప్పగా ప్రకటించారు. తాజాగా, రాష్ట్రంలో 11 మార్కెట్ కమిటీల పరిధిలో 64 జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలను సిసిఐ ప్రారంభించింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలో 5.40 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. దాదాపు ఎనిమిది లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.సిసిఐ ద్వారా ఇప్పటి వరకు నాలుగు వేల మంది



రైతుల నుంచి 90 వేల క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారు. వర్షాలకు దెబ్బతిన్న పత్తిని కొనుగోలు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని, సిసిఐ నిబంధనల సడలింపునకు కేంద్రంతో చర్చలు వేగవంతం చేశామని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న యాప్ విధానం మార్చాలని, 12 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా కొనుగోలు చేయాలని కోరామని మంత్రి ప్రకటించినా ఇప్పటి వరకు కేంద్రం నుంచి స్పందన లేదు.

# సాయుధ పోరాటాన్ని విరమిస్తాం

## జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం

## ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ

**రాయపూర్, నవంబర్ 28 :**

మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర-మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ



లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.


# రాజధాని కోసం మరో 16వేల ఎకరాలు

## ల్ఆయండ్ పూలింగ్‌లో చేపట్టడానికి సిద్ధం

## ఎపి కేబినేట్ భేటీలో నిర్ణయం

**అమరావతి, నవంబర్ 28 :**

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ చేపట్టాలని రాష్ట్ర కేబినెట్‌లో ఆమోదం తెలిపింది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినేట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వివిధ అవసరాలు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ దశలో మరో16 వేల ఎకరాల సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన పక్రియపై ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. మొదటి దశలో ప్రభుత్వ భూమి16 వేల ఎకరాలు సీఆర్డీఏకు ప్రభుత్వం అప్పగించింది. రాజధాని అమరావతి కోసం మొత్తం 50 వేల ఎకరాలు రైతుల నుంచి భూ సమీకరణ చేపట్టాలని ప్రభుత్వం భావించింది. మొదటి దశలో రైతుల నుంచి 34 వేల ఎకరాల సమీకరణ.. రెండో దశలో మరో 16 వేల ఎకరాలపై కసరత్తు చేస్తోంది. త్వరలో ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను సీఆర్డీఏ విడుదల చేయనుంది. మొత్తం ప్రభుత్వ భూమి, రైతుల వద్ద నుంచి తీసుకున్న భూమితో కలిపి 74 వేల ఎకరాలలో రాజధాని నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టనుంది. రెండో విడత భూ సమీకరణకు సంబంధించి 7 గ్రామాల్లో భూ సేకరణ చేయనుంది. వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, ఎండ్రాయిలో 2,166 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాల భూ సమీకరణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ అసైన్డ్ భూములతో కలిపి మొత్తం 20, 494 ఎకరాల భూ సేకరణ ద్వారా సీఆర్డీఏ తీసుకోనుంది. రాజధాని విస్తరణలో భాగంగానే మలిదశ భూ సమీకరణ చేపడుతున్నామని మంత్రి నారాయణ తెలిపారు. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం




ఆయన మీడియాతో మాట్లాడారు. రైల్వే స్టేషన్, స్పోర్ట్స్ సిటీ, విమానాశ్రయం, స్మార్ట్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్‌కు 16,666 ఎకరాలు సమీకరిస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్స్ నిర్వహించే స్థాయిలో అంతర్జాతీయ క్రీడానగరం నిర్మిస్తామని తెలిపారు. రైతుల అంగీకారంతోనే భూ సమీకరణ చేస్తామని స్పష్టం చేశారు. 5వేల ఎకరాల్లో విమానాశ్రయం నిర్మించనున్నట్టు వివరించారు. గతంలో ఇచ్చిన ప్రయోజనాలనే రైతులకు అందిస్తామని అన్నారు. కొండప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూమి కూడా తీసుకుంటామన్నారు. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తామన్నారు. అమరావతి రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్టు నారాయణ తెలిపారు.

# అభివృద్ధే లక్ష్యం

(మొదటి పేజి (తరువాయి)

ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా అని అన్నారు. రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారని గుర్తు చేశారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# రైతుల త్యాగం

(మొదటి పేజి (తరువాయి)

రుగుతున్నాయి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు. ఎపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కూడా ఆదుకున్నారు. భారత్ లో అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ విశాఖకు వస్తోంది. దీనికి అండగా ఆమె నిలిచారు.15 బ్యాంకులు, బీమా కంపెనీలు రూ.1334 కోట్లతో తమ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. రాజధానిలోని ÷నాన్షియల్ డిస్టిక్ట్ లోని బ్యాంక్ స్ట్రీట్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా లావాదేవీలకు ఈ కార్యాలయాలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు.

# దోషులకు శిక్ష పడాలి

(మొదటి పేజి (తరువాయి)

ఇష్యూలా మారుస్తున్నారు. లడ్డూలో కల్తీ నెయ్యి, పరకామణి అంశాలను రాజకీయ వివాదాలుగా మార్చారని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. "పరకామణి కేసులో సమగ్ర దర్యాప్తు జరపాలి. దోషులు ఎవరో నిగ్గు తేల్చాలి. దోషులకు కోర్టు ద్వారా శిక్ష పడాలి. మీ హయంలో జరిగింది కాబట్టి విచారణకు పిలిచామని చెప్పారు. ఎవరిని పిలిచినా ఎవరిని విచారించినా రాజకీయం చేయొద్దు. తప్పు ఎవరు చేసిన తప్పే తప్పు. చేసినా దోషులను శిక్షించాలని మేము చెప్తున్నాం. నన్ను పిలిచినా, భూమన కరుణాకర్ రెడ్డిని పిలిచినా విచారణ కోసమే పిలిచారు." అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# దిత్వా తుఫానుతో అప్రమత్తం

(మొదటి పేజి (తరువాయి)


ఉందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. దిత్వా తుపాన్ ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురవనున్నాయి. దిత్వా తుపాన్ ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయి. శని, ఆది, సోమవారాల్లో కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. శనివారం నాడు నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అతి భారీ వర్షాలు.. శ్రీసత్యసాయి, అనంతపురం, కడప, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు భారీ వర్ష సూచన ఉంది. ఆదివారం, సోమవారాల్లో కూడా కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# గోవాలో 77 అడుగుల శ్రీరాముడి కాంస్య విగ్రహం



**గోవా, నవంబర్ 28 :**

దక్షిణ గోవా కనకోన పట్టణంలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం లో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఎత్తైన శ్రీరాముని కంచు విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆవిష్కరించారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా ఈ విగ్రహావిష్కరణ జరిగింది. సాధువులు, సంతులతో తనకున్న ఆధాత్మిత అనుబంధాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజలు తమ సంస్కృతితో మమేకమయ్యేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మఠం 550వ వార్షికోత్సవంపై ఆర్గనైజేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఎస్ ముకుంద్ కామత్ మాట్లాడుతూ, 15,000 మంది ఈ ఈవెంట్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. శంకర్ మహదేవన్, అనూప్ జలోటా తదితర ప్రముఖ కళాకారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం తొలి సారస్వత బ్రాహ్మణ వైష్ణవ మఠమని పీఎంఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ గోవాలోని పార్టగాలిలో మఠం ప్రధాన కార్యాలయం ఉంది. 13వ శతాబ్దంలో జగద్గురు మధ్వాచార్యులు స్థాపించిన ద్వైత సిద్ధాంతాన్ని ఈ మఠం అనుసరిస్తుందని పేర్కొన్నారు.



# ఎరువుల దుకాణాలు, గిడ్డంగుల తనిఖీ

**తాడిపత్రి, నవంబర్ 28:**
తాడిపత్రి మండల పరిధిలోని ఎరువుల దుకాణాలు, గిడ్డంగులపై శుక్రవారం రాయదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మజ, వ్యవసాయ అధికారి ఆంజనేయులు నేతృత్వంలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మజ మాట్లాడుతూ తనిఖీలలో భాగంగా మన గ్రోమోరు, శ్రీ సాయి కేశవ ఫెర్టిలైజర్స్, న్యూ అన్నదాత ఫర్టిలైజర్స్, శ్రీ గురుదత్త ఎంటర్ ప్రైజెస్ లలో ఎరువుల స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, కొనుగోలు,అమ్మకాల వివరాలు, నిర్దేశ గడువు తేదీలు, లేబులింగ్, నాణ్యత ప్రమాణాలు పరిశీలించామని తెలిపారు. శ్రీ సాయి కేశవ ఫెర్టిలైజర్ షాప్ నందు 14 35 14 ఇరిగేషన్ ఉన్నందున స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగిందని, న్యూ అన్నదాత ఫర్టిలైజర్ షాప్ నందున ఎంఒపి 20 బ్యాగులు వ్యత్యాసం ఉన్నందున స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో దుకాణాల్లో లేబులింగ్ లోపాలు, అనుమతి లేకుండా స్టాక్ ధరలో వ్యత్యాసాలు, గడువు ముగిసిన ఎరువుల నిల్వ తేదాలు ఉంటే సంబంధిత వారికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు నాణ్యత ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు అందించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నియమితంగా కొనసాగుతాయన్నారు. రైతులు నాసిరకం, అనుమానాస్పద ఎరువుల విక్రయాన్ని గమనించినట్లయితే వెంటనే తాడపత్రి మండల వ్యవసాయ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
గిడ్డంగులను తనిఖీ చేస్తున్న దృశ్యం



గిడ్డంగిలో స్టాకు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

# రైతులు ఆందోళన చెందవద్దు

## చెరువు సంఘం అధ్యక్షుడు బిటి రమేష్ ..

**కనేకల్, నవంబర్ 28 :**
శ్రీ చిక్కనేశ్వర స్వామి చెరువు ఆయుకట్ట పిల్లర్ ఒరిగిన సంఘటనలో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెరువు సంఘం అధ్యక్షుడు బిటి రమేష్ అన్నారు. మూడు రోజుల క్రితం అకస్మాత్తుగా చెరువు పిల్లర్ కృంగిపోవడంతో గంగలాపురం, రచ్చుమర్రి, ఆదిగానపల్లి, తో పాటు పంటపొలాలకు వెళ్లే రైతులకు దారి రాకపోకలు ఆగిపోవడంతో నీటిని నిలుపుదల చేస్తారో లేదో అని వదంతులు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు అనే విషయం తెలుసుకున్న రమేష్ శుక్రవారం పిల్లర్ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పిల్లర్ కృంగిపోయినంత మా త్రాన రైతులు పంటలకు నీరు నిలుపుదల చేస్తారు అనే వదంతులను ఎవరు నమ్మొద్దని పంటకు నీటిని అందిస్తామని అన్నారు. పిల్లర్ కుంగిపోయిన రైతులకు పంటలు పండించుకోవడానికి ఏమాత్రం ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు గారితో చర్చించి చివరి ఆయకట్టు రైతు భూములకు సైతం నీరు అందించే విధంగా చూస్తామన్నారు. కాలువ శ్రీనివాసులు అండ దండలు ఉన్నంతవరకు ఏ రైతు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ పరిశీలనలో గోపాల్ నాయుడు, తిప్పేస్వామి, నాగప్ప తదితర రైతులు పాల్గొన్నారు.



బ్రిడ్జి పిల్లర్‌ను పరిశీలిస్తున్న చెరువు సంఘం అధ్యక్షుడు రమేష్

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించండి

## ఎద్దులపల్లి పీహెచ్సీ తనిఖీ..

## ఎంపీపీ భోగాతి మురళీమోహనరెడ్డి..

**పామిడి, నవంబర్ 28:**
విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీపీ భోగాతి మురళీమోహనరెడ్డి వైద్యులను ఆదేశించారు. మండల పరిదిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శు క్రవారం ఎంపీపీ భోగాతి మురళీమోహనరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్సీ రికార్డులను పరిశీలించి వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించిన ఎంపీపీ భోగాతి మురళీమోహనరెడ్డి పీహెచ్సీలో వైద్యులు అందుబాటుబాటులో ఉండాలని విధుల పట్ల అలసత్వం వద్దని సుచిస్తూ రోగులకు అందుతున్న వైద్యసేవలు అందుకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా.. అంటూ ఆరా తీశారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని తెలియజేస్తూ పరిసరాల పరిశుభ్రతపై సిబ్బందికి తగు సూచనలు చేస్తూనే పరిశుభ్రతను పెంపొంచింది ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి చేయాలని ఆరోగ్య సిబ్బందికి ఎంపీపీ భోగాతి మురళీమోహనరెడ్డి సూచించారు. పీహెచ్సీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



పీహెచ్సీ రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీపీ భోగాతి మురళీమోహనరెడ్డి

# అర్హులైన ఎస్సీలకు ఇల్లు మంజూరు చేయండి

## హౌసింగ్ ఏఈకి వినతి పత్రం..

**యాడికి, నవంబర్ 28 :**
యాడికి మండలంలోని అర్హత కలిగిన ఎస్సీలకు ఇల్లు మంజూరు చేయాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్ కు విన్నత పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ జాతీయ నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు సూచనలతో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ సలహా మేరకు యాడికి మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామాల్లో గల ఎస్సీలకు అర్హత ఉండి సొంత స్థలం ఉన్న ప్రతి ఒక దళితుడికి ఇల్లు మంజూరు అయ్యేలాగా చూడవలసిందిగా మండల హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి ఏఈ లోకేష్ కుమార్ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాడికి మండల అధ్యక్షులు %జూ%.బాలు , మండల గౌరవ అధ్యక్షులు వెంగళ శ్రీనివాసులు , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల మురళి , నియోజకవర్గ కన్వీనర్ ఆర్ దేవరాజ్ , రాజేష్ , రవికుమార్ , ఎంఎస్పీ మండల కన్వీనర్ గుర్రప్ప పాల్గొనడం



హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# ఎన్.హెచ్ 544డి రహదారి భూ సమస్యలు వేగవంతంగా పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ ఆనంద్..

**తాడిపత్రి, నవంబర్ 28:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి బెంగుళూరు వరకు కొనసాగుతున్న రహదారి నిర్మాణం ఎన్.హెచ్ 544డికి సంబంధించిన భూ సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఎన్.హెచ్ 544డికి సంబంధించిన భూ సమస్యలపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డికి సంబంధించి తాడిపత్రి అర్బన్, బుగ్గ, బొడిగానిదొడ్డి, ముచ్చుకోట, కొండాపురం, ఎర్రగుంటపల్లి, తదితర గ్రామాల పరిధిలో పెండింగ్ ఉన్న భూ సమస్యల



అధికారులను ఆదేశిస్తున్న కలెక్టర్ ఆనంద్

పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కేశవనాయుడు, నేషనల్ హైవే పిడి తరుణ్ కుమార్, మేనేజర్ మురళీకృష్ణ, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వం సాధనకు కృషి

## ఐకేపీ ఏపిఎం నల్లప్ప..

**పామిడి, నవంబర్ 28:**
సమాజంలో లింగ సమానత్వం సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఐకేపీ ఏపిఎం నల్లప్ప పిలుపునిచ్చారు. జెండర్ సమానత్వం కోసం జాతీయ ప్రచారంలో భాగంగా శుక్రవారం జ్యోతీ మండల సమాఖ్య కార్యాలయం



గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మానవహారం ఏర్పాటుచేసిన గ్రామైఖ్య సంఘాల సభ్యులు





ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామైఖ్య సంఘాల సభ్యులు

నుండి ర్యాలీ చేపట్టిన గ్రామైఖ్య సంఘాల సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మానవహారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఐకేపీ ఏపిఎం నల్లప్ప మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుషులిద్దరూ సమానమేనని అన్నారు. స్త్రీ, పురుషుల సమానత్వంపై జాతీయ స్థాయిలో ప్రచారానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం వివక్ష ఉన్నచోట అవగాహన కల్పిస్తూ చైతన్యపరచాలని ఆదేశించటం జరిగిందన్నారు. సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనన్న భావన కల్పించడానికి ఎక్కడికక్కడ ర్యాలీలతో ప్రచారం చేస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో సిసిలు సుబ్బారాయుడు, పార్వతి, ఓబులేసు, జనరల్ సీఆర్పీ రమాబాయి, అకౌంటెంట్ నాగమణి, అనినిమేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లంపల్లి, మాల్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం

**కనేకల్, నవంబర్ 28 :**
మండల పరిధిలోని పుల్లంపల్లి, మాల్యం గ్రామాల్లో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమం శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అక్కిరెడ్డిగారి వన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం చాలా అద్భుతమైందని రైతులకు పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి, ఆదాయం పెంచుకునే విధంగా ప్రభుత్వం రైతన్నలకు సహకరించిందన్నారు.సలహా సూచనలు తీసుకొని దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వం వచ్చి 18 నెలల కాలంలో రైతులకు టిడిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించిందని అన్నారు. రైతులకు ఎంతో కష్ట సమయంలో ఎరువులు, 90 శాతం సబ్సిడీ కింద డ్రిప్ పరికరాలు,రైతన్నకు



మాల్యం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు, గ్రామస్తులు



రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా పుల్లంపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి

అన్నదాత పెట్టుబడి సాయం,నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు, తుఫాన్ సమయంలో రైతులకు అండదండగా ఉంటూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పట్టించుకుని అధిక మొత్తంలో పంటలు నష్టపోకుండా అధికారులను సంబంధం చేసి కాపాడిందన్నారు.
ఇలా ఎన్నో కార్యక్రమాలను రైతుల కోసం చేపట్టిందన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద పెట్టుబడి సహాయంగా ఇప్పటికే రెండు విడతల్లో 14 వేల రూపాయలు ఖాతాలలో జమ చేసిందన్నారు. మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీల్లో రైతన్న మీకోసం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సుదర్శన్,పుల్లంపల్లి గ్రామ నాయకులు ప్రభాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, తిప్పేస్వామి, శరభన్న గౌడ్, అశోక్ గౌడ్, ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భావితరాలకు మార్గదర్శకుడు పూలే

**గుత్తి, నవంబర్ 28:**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే భావితరాలకు మార్గదర్శకుడు అని పలువురు వక్తలు కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం పత్తికొండ రోడ్డు సర్కిల్‌లోని పూలేవిగ్రహానికి గుత్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. 1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చున్నారు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు., అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారన్నారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారన్నారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే. వారి సేవలను స్మరించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

నాయకులు శ్రీధర్ గౌడ్, దేశాయ్ నాగరాజు, జయప్రకాష్, పలువురు ఉపాధ్యాయులు, గుత్తి పట్టణ కన్వీనర్ కప్పలబండ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి , పట్టణ మాజీ కన్వీనర్ హుస్సేన్ పీరా, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి సివి రంగారెడ్డి, జిల్లా నాయకులు కేయం రంగనాయకులు, జిఎం భాష, రంగస్వామి, రమేష్ రెడ్డి, భీమలింగ, గుత్తి మున్సిపల్ కౌన్సిలర్లు వి.వరదరాజులు, ఖాజా ఖాన్, కెవి రమణ, అరవింద్ బాబు, గుత్తి వైస్సార్ సిపి సీనియర్ నాయకులు మలికార్జున, బళ్లారి హరినాథ్ రెడి,్డ అబ్దుల్ , అన్వర్ పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు



గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

# ఆసుపత్రిలో గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

గుత్తి నవంబర్ 28.
పట్టణంలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి నందు శుక్రవారం గర్భిణులకు ఉచితంగా పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన గుంతకల్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన అప్పటినుంచి ప్రతి శుక్రవారం మహిళలకు పౌష్టికార పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగానే శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గుత్తి ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఎల్లప్ప టిడిపి నాయకులు కోనంకి నాగేశ్వరరావు కోనంకి కృష్ణ జానకిరామ్ తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




కరిడి కొండలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో ప్రభాకర్

# కరిడికొండలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం

## ఎంపీడీవో ప్రభాకర్ ..

**గుత్తి, నవంబర్ 28:**
గుత్తి మండల పరిధిలోని కరటికొండ గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా శుక్రవారం కరటికొండ గ్రామపంచాయతీ పరిధిలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుత్తి ఎంపీడీవో ప్రభాకర్ తాటికొండ గ్రామానికి చేరుకుని వైద్యారోగ్య శాఖ సిబ్బంది నిర్వహిస్తున్న డ్రైడే కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ నివాసం ఉంటున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నెలలో ప్రతి మూడవ శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని పాటించాలని వివిధ రకాల అనారోగ్య సమస్యల నుండి రక్షించుకోగలుగుతారని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నర్సింహులు పలువురు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ఆత్మహత్య చేసుకున్న జ్యోతి

# వివాహిత ఆత్మహత్య

**గుత్తి, నవంబర్ 28:**
మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ రైల్వే ఇన్స్టిట్యూట్ సమీపంలో నివాసం ఉండే రైల్వే ఉద్యోగి సతీమణి జ్యోతి (23)శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గుత్తి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాహుల్ కుమార్ లోకో పైలట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆయన విధులకు వెళ్లిపోయాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో జ్యోతి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సంఘటనపై గుత్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు

# వైటి చెరువులో శవంగా కనిపించిన మహిళ

**గుత్తి, నవంబర్ 28:**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ ఏవిఆర్ స్కూల్ సమీపంలో రెండు రోజుల క్రితం అదృష్టమైన వివాహిత విజయలక్ష్మి (50) శు క్రవారం గుంతకల్లు మండలం వైటిచెరువు గ్రామ సమీపంలోని చెరువులో



విజయలక్ష్మి

శవమై కనిపించింది. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన విజయలక్ష్మి గత రెండు రోజులుగా కనిపించడం లేదని ఆమె కుమారుడు లక్ష్మీకాంతరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గత రెండు రోజులుగా పోలీస్ జాగిలాలతోపాటు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. అయితే అనూహ్యంగా ఆమె గుంతకల్ మండలం వైటీ చెరువు గ్రామ సమీపంలోని చెరువులో శవమై కనిపించింది. వైటి చెరువు గ్రామస్తుల సమాచారం మేరకు మృతదేహాన్ని బయటకు తీసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుత్తి పోలీసులు తెలిపారు.



వీరనారప్పను పరామర్శిస్తున్న చిలకం మధుసూదన్ రెడ్డి

## బిజెపి నాయకుడిని పరామర్శించిన చిలకం

**బత్తలపల్లి, నవంబర్ 28:**
బిజెపి సీనియర్ నాయకులు, మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్పను జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఐదు రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదాన్ని గురై, కాళ్లకు గాయాలయి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న వీరనారప్ప వద్దకు చిలకం మధుసూదన్ రెడ్డి, మండల జనసేన నాయకులతో కలిసి అప్రా చెరువు గ్రామంలోని వీరనారప్ప నివాసంలో ఆయనను కలసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని చిలకం మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ పరామర్శలో మండల జనసేన అధ్యక్షులు పురంశెట్టి రవి, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.



రైతులకు కరపత్రాలను అందిస్తున్న నాయకులు

## రైతన్న మీకోసం అన్నదాత సుఖీభవ గడప గడప కార్యక్రమం

### తెదేపా నేతలు..

**తనకల్లు, నవంబర్ 27:**
కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు తనకల్లు మండల పరిధిలోని దిగువతోట్లిపల్లి పంచాయతీలో రైతులకు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమం నిర్వహించారు. నిధులు రైతుల ఖాతాలోజమ చేయడంతో కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తోందని తెదేపా నాయకులు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మండలాల పరిధిలోని ప్రతి గ్రామంలో వున్నటువంటి ప్రతి పల్లెల్లో గడప గడప కు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి సాయం తో పాటు ఎన్నో రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్ర పెదప్రజలకు ప్రజల ముంగిట చేరువ చేస్తోందని తెదేపా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు షేక్ మహబూబ్, సీనియర్ నాయకులు కందికట్ల వెంకటేశ్వర్లు, తోట్లి నారాయణ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ చిన్నికృష్ణ,పురుషోత్తం రెడ్డి, నారాయణ, రాజు, క్రిష్టప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎం ఇ ఓ శ్రీధర్

**రోళ్ల, నవంబర్ 28 :**
మండలంలోని పి గొల్ల హట్టి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ సందర్శించారు. ఉదయం జెండా వందనం ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి శుక్రవారం పాఠశాలల్లో జెండాను ఎగురవేసి విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించాలని ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి సూచించారు అదేవిధంగా పాఠశాలలో ఇటీవల జరిగిన సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షల ప్రశ్నాపత్రాల మూల్యాంకనం మరియు అసెస్మెంట్ పుస్తకాల లో పిల్లల రాసిన సమాధానాలను పరిశీలించడం జరిగింది అలాగే మధ్యాహ్న భోజనం రికార్డులను ఉపాధ్యాయ హాజరు విద్యార్థుల హాజరు ఇతర రికార్డులను తనిఖీ చేసారు.



జెండా ఎగరవేస్తున్న ఎంఇఓ శ్రీధర్

## 40 ఏళ్లు పైబడిన ఓటర్లతో మ్యాపింగ్ చేయండి

### తహసీల్దార్ షేక్షావలి..

**రోళ్ల, నవంబర్ 28 :**
40 ఏళ్ల వయసుపైబడిన ఓటర్లతో మ్యాపింగ్ చేయాలని తహసీల్దార్ షేక్షావలి సూచించారు. స్థానిక రెవిన్యూ కార్యాలయం లో శుక్రవారం పోలింగ్ బూత్ ఆఫీసర్ లతో సమావేశం నిర్వహించారు. ఎలెక్షన్ కమిషన్ ప్రత్యేకంగా చేపట్టిన (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) లో భాగంగా 2002 ఓటరు లీస్టు తో 2025 ఓటర్లను 40 ఏళ్ళ వయసు కన్న ఎక్కువ కలిగిన ఓటర్ల తో మ్యాపింగ్ చేయాలని బి యల్ ఓ లకు అవగాహన కల్పించారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ షేక్షావలి

# దశాబ్దాల కల సాకారం చేసిన కూటమి ప్రభుత్వం

### నేతల చిత్రపటాలకు పాలాభిషేకం ..

**రోళ్ల, నవంబర్ 28 :**
ప్రజల కోసం, మడకశిర నియోజకవర్గ కోసం ప్రతి క్షణం ఆలోచిస్తూ తెలుగుదేశం పార్టీని ముందుకు నడుపుతూ కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండుమల తిప్పేస్వామి పోరాటం ఈరోజు నెరవేరిందని మండల టిడిపి నాయకులు అన్నారు. మడకశిర ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు కోసం జీవో విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు యువ నాయకులు లోకేష్ బాబు, రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ చిత్రపటాలకు మడకశిర పట్టణం జ్యోతిరావు బాపూలే సర్కిల్‌లో మండల టిడిపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2022 ఫిబ్రవరి 22 నుంచి మూడు రోజులు మౌన, దీక్ష నిరసన ర్యాలీ ,రిలే నిరాహార దీక్ష, వంటి కార్యక్రమం అఖిలపక్షం నాయకులతో ప్రజలతో నిర్వహించిన జగన్మోహన్ రెడ్డి మడకశిర ప్రాంత వాసులపై చిన్న చూపు చూశారు ర్యాలీలు నిర్వహించిన కనికరించలేకపోయారు, రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి అమరాపురం, ఆగళి, గుడిబండ, రోళ్ళ, మడకశిర మండల నుంచి పెనుగొండ సుదూర ప్రాంతమైనందున రెవెన్యూ సమస్యలపై ప్రజలు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంత వాసి ప్రజల కష్టాలను చూసిన కనికరించకుండా రెవిన్యూ శాఖ మంత్రిగా పనిచేసిన ఆర్డీవో కార్యాలయాన్ని తీసుకోరాలేకాపోయారని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేకసార్లు చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించి అధికారంలోకి వచ్చిన వెంటనే మడకశిరలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలలలో మడకశిర ప్రాంతం గుండుమల గ్రామానికి వచ్చినప్పుడు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు చొరవతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించి ఈ ప్రాంతానికి ఆర్డిఓ కార్యాలయం అవసరమని గుర్తించి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు, అందులో భాగంగా మంత్రులతోను యువ నాయకులు నారా లోకేష్ బాబు తోను అసెంబ్లీ సమావేశాలకు వెళ్ళినప్పుడల్లా మడకశిర ప్రాంత అభివృద్ధి ప్రదాత అయినటువంటి నా సోదరులు ఎమ్మెస్ రాజు కర్ణాటక సరిహద్దులో ఉన్న మడకశిర ప్రాంతానికి ఆర్డిఓకార్యాలయం అవసరమని వారికి తెలియజేశారు. మడకశిర ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు కోసం జీవో విడుదల చేసిన సందర్భంగా మడకశిర ప్రాంత ప్రజలు ఎన్నో దశాబ్దాల నుంచి వేచి చూస్తున్న నెరవేరని కల సహకారమైందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. మడకశిర నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేసారు.త్వరలోనే సుందరంగా ఆర్డీవో భవనాన్ని ఏర్పాటు చేసి ప్రారంభోత్సవానికి మంత్రులను పిలిపించి నియోజకవర్గ ప్రజలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికి అంగరంగ వైభవంగా ఆర్డిఓ కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ఎస్ గురుమూర్తి కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,తెదేపా మండల కన్వీనర్ జీ.కే ఈరన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ మాజీ జడ్పీటీసీ సన్నతిమ్మప్ప, టి.ఎన్.టి.యు.సి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొడ్డేరి ఉమేష్ తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు,సింగల్ విండో డైరెక్టర్ భరత్ టి.ఎన్.టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షుడు బ్యాడిగేరి మూర్తి,నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి,తెదేపా బీసీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు.వైస్ సర్పంచ్ ఎల్కేపల్లి రాజు మండల తెలుగు యువత అధ్యక్షులు యూనిట్ ఇన్చార్జ్ హేమంత్ కుమార్,మీసేవ వెంకటేష్, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, వి.ఎన్ హళ్లి నారాయణప్ప.మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలకృష్ణ,ఐటీడీపి అధ్యక్షులు నాగేంద్ర,డీలర్ల సంఘం గౌరవాధ్యక్షులు పిలిగుండ్ల నరసప్ప నాయకులు నాగభూషణ, నారాయణప్ప, హనుమంతరాయప్ప,వద్రహట్టి నాగరాజు, హులికుంట నాగరాజు,యానిమేటర్ మంజునాథ్, శ్రీరంగ,అన్ని అనుబంధ కమిటీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు.
చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారాలోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

# మడకశిర రెవెన్యూ డివిజన్ ఆమోదం జీవో విడుదల

### నేతల చిత్రపటాలకు పాలాభిషేకం..

**అమరాపురం, నవంబర్ 28:**
మడకశిర రెవెన్యూ డివిజన్ ప్రకటన జీవో విడుదలైన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చిత్రపటానికి అమరాపురం బస్టాండ్ లో మడకశిర నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతీ ప్రసాద్, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పే స్వామి ఉపాధ్యక్షుడు అను స్టూడియో హనుమంతు, కళారాజనపల్లి కాంతా రాజు,, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, వలస పంచాయతీ కన్వీనర్ నాగరాజు,, నిరంజన్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ విరూప సముద్రం మంజునాథ్, తెలుగుదేశం యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్,, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, నియోజకవర్గ టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు మహాలింగప్ప, మద్దనకుంట రఘు, బండెప్ప గారి హనుమంతరాయ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న నాయకులు



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం, పాల్గొన్న దేశం పార్టీ నాయకులు

# ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపండి

### ఏడిఏ లక్ష్మా నాయక్..

**బత్తలపల్లి, నవంబర్ 28:**
ప్రకృతి వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలని ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మా నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గంటాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పి.ఓబిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ధర్మవరం ఏడిఏ లక్ష్మా నాయక్, ఏఈవో శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడిఏ లక్ష్మా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని అన్ని మండలాల్లోని గ్రామాల్లో నిర్వహిస్తూ, రైతు సేవా కేంద్రం సిబ్బంది టీం లీడర్ గా ఉంటూ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో కలిసి ఇంటింటా సర్వే వారోత్సవ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రైతులు ఒకే పంటకు పరిమితం కాకుండా, తమకున్న విస్తీర్ణంలో అంతర పంటలు వేయాలని సూచించారు. వ్యవసాయ ఉద్యానవన పంటలతో పాటు కూరగాయలు మల్బరీ వంటి పంటలను సాగు చేయాలని కోరారు. రసాయన ఎరువులు పురుగుల మందులను విచక్షణారహితంగా వాడకుండా, ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టడం ద్వారా పెట్టుబడి తగ్గించుకోవాలని తెలియజేశారు. ఇప్పుడున్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వాడేందుకు ప్రభుత్వం 90శాతం సబ్సిడీతో అందిస్తున్న డ్రిప్ స్ప్రింగ్ రైతులు సద్వినిగం చేసుకోవాలని, అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు ఐదు ఎకరాల లోపు 100 శాతం సబ్సిడీ అందుబాటులో ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మార్కెట్లో డిమాండ్ విలువ ఉన్న పంటలను సాగు చేయాలని, రైతు కూలీల కొరతను అధిగమించేందుకు ఆధునిక వ్యవసాయ పనిముట్లు పంట కోత మిషన్లు వాడి పెట్టుబడిని తగ్గించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, వాల్యూ ఎడిసన్ కోసం సహకారం అందిస్తుందని అంతేకాక అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ వంటి వివిధ పథకాల ద్వారా పెట్టుబడులకు ప్రభుత్వం నుంచి కూడా సహాయం అందుతున్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు రైతు సేవా కేంద్ర సిబ్బంది అనుబంధ అధికారులు అందరూ కలిసి, ప్రభుత్వం చేపట్టిన నిర్ణయత సమయంలో 100శాతం రైతు కుటుంబాలను ఏపీ ఎయిమ్స్ యాప్ నందు పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ లక్ష్మా నాయక్ తోపాటు,ఏఈఓ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి,ప్రకృతి వ్యవసాయ కేంద్రం సిబ్బంది ఓబులమ్మ, రైతు సేవ కేంద్రం సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



గంటాపురంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఏడిఏ లక్ష్మానాయక్,అధికారులు, రైతన్నలు



జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న యూటీఫ్ నాయకులు

## ఘనంగా పూలే 155వ వర్ధంతి వేడుకలు

**రోళ్ల, నవంబర్ 28 :**
మడకశిర పట్టణం లోని యూటీఫ్ జిల్లా గౌరవధ్యక్షులు భూతన్న ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన కే. భూతన్న మాట్లాడుతూ అస్పృశ్యతను, అంటరానితనాన్ని ఎండగట్టిన గొప్ప సంఘసంస్కర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన దీనజన బాంధవుడు, మహిళా విద్యాభివృద్ధికి బాటలు వేసిన విద్యావేత్త, సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మ జ్యోతిబాపూలే తాను రచించిన" గులాం గిరి" పుస్తకమునందు తన కలాన్ని ఖడ్గంగా చేసుకుని సమాజంలోని సాంఘిక దురాచారాలను, మూఢనమ్మకాలను కూకటి వేళ్లతో సహా పెకలించిన తొలి తరం సాంఘిక విప్లవకారుడిగా ప్రజలచే మహాత్ముడిగా నిరాజనాల అందుకున్న యుగపురుషుడు జ్యోతిబాపూలే కనుక వారి ఆశయాలను అనుగుణంగా సమ సమాజ స్థాపన కోసం మనమందరం నడుం బిగిద్దాం అంటూ కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఫ్ నాయకులు పాల్గొన్నారు.



రైతులకు కరపత్రాలను అందిస్తున్న నాయకులు

## హాళ్ళికెరలో రైతన్న మీకోసం కార్యక్రమం

### మండల రైతు సంఘం అధ్యక్షుడు హాళ్ళికెర రామన్న..

**అగళి, నవంబర్ 28 :**
మండల పరిధిలోని హాళ్ళికెర గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతన్న మీకోసం కార్యక్రమం శుక్రవారం వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల రైతు సంఘం అధ్యక్షుడు హాళ్ళికెర రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం చాలా అద్భుతమైనదని రైతులకు పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి, ఆదాయం పెంచుకునే విధంగా ప్రభుత్వం రైతన్నలకు సహకారం అందిస్తుందని అన్నారు. సలహా సూచనలు తీసుకొని దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలల కాలంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని అన్నారు.రైతులకు ఎంతో కష్ట సమయంలో ఎరువులు,90 శాతం సబ్సిడీ కింద డ్రిప్ పరికరాలు,రైతన్నకు అన్నదాత పెట్టుబడి సాయం,నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు,తుఫాన్ సమయంలో రైతులకు అండదండగా ఉంటూ రైతుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ అధిక మొత్తంలో పంటలు నష్టపోకుండా అధికారులతో సమన్వయం చేసి కాపాడిందన్నారు.ఇలా ఎన్నో కార్యక్రమాలను రైతుల కోసం చేపట్టిందన్నారు.ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద పెట్టుబడి సహాయంగా ఇప్పటికే రెండు విడతల్లో 14 వేల రూపాయలు ఖాతాలలో జమ చేసిందన్నారు.మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల్లో రైతన్న మీకోసం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. అనంతరం రైతు కేంద్రసేవ కేంద్రం సిబ్బంది ఎంపీఈవో ప్రశాంత్ రైతులకు కరపత్రాలను అందించి వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల రైతు సంఘం అధ్యక్షుడు హాళ్ళికెర రామన్నతో పాటు గంగాధర్,తిప్పేస్వామి, అంగడి రంగనాథప్ప, హరీష్,రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మడకశిర రెవిన్యూ డివిజన్ కావాలని ఆనాడు మౌనదీక్ష చేపట్టిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి(పాతచిత్రం)

## ఆనాటి పోరాటం ఫలించిన వేళ..

### రెవిన్యూ డివిజన్ డిమాండ్ లేవనెత్తిన గుండుమల..

**రోళ్ల, నవంబర్ 28 :**
ఆనాటి పోరాటం ఫలితమే నేడు మడకశిర రెవిన్యూ డివిజన్‌కు సుగమమైంది. మడకశిర రెవెన్యూ డివిజన్ కావాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లేవనేత్తారు. పట్టువదలని విక్రమార్కులగా రెవిన్యూ డివిజన్ సాధించేవరకు అయన పోరాటం ఆగలేదు. గత వైకాపా ప్రభుత్వం లో జిల్లాల విభజన చేసినప్పుడు మడకశిర ను రెవిన్యూ డివిజన్ చేయాలని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బిజ్యం వేసారు.అప్పుడు జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోకపోవడం తో కార్యాచరణ కాలేదు. 2029 లో కూటమి ప్రభుత్వం రావడం మడకశిర ఎమ్మెల్యే గా ఎం.ఎస్ రాజు గెలవడం మూలంగా మడకశిర రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కు కలిసి వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లోకేష్ పవన్ కళ్యాణ్ నియోజకవర్గ డాష్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రజల కోసం ఈ నియోజకవర్గ కోసం ప్రతి క్షణం ఆలోచిస్తూ తెలుగుదేశం పార్టీని ముందుకు నడుపుతూ కృషి చేస్తున్న గుండుమల తిప్పేస్వామి, శ్రీనివాస్ మూర్తి పోరాటం తో చిరకాల కలను నెరవేర్చినట్లయిందని ఏఎంసి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మడకశిర కెంచు యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మడకశిర పట్టణంలో ఆనాడు నిరసన ర్యాలీ చేపట్టిన దృశ్యం(పాతచిత్రం)

# సీఎం చంద్రబాబుతోనే రైతాంగానికి చేయూత

## టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి..

**పెద్దకడబూరు, నవంబర్ 28 :**
ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రైతాంగానికి అన్ని విధాలుగా లబ్ధి చేకూరుతుందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, ఆర్టీఐ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరులో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, బసలదొడ్డిలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, చిన్నకడబూరులో ఆర్టీఐ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, జాలవాడిలో టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ యంకన్న, నాయకులు భీమన్న, శాంతప్ప, దేవదానం, కిష్టప్ప, సురేష్, సంజీవప్ప, నౌలేకల్ లో టీడీపీ నాయకులు నరసింహులు, రాజు, నగేష్, మానప్ప, వీరేష్, అయ్యప్ప, లక్ష్మన్న రైతన్న కోసం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం కింద చేకూరిన లబ్ధిని రైతులకు వివరించారు. రైతన్న కోసం కార్యక్రమంలో భాగంగా రైతులను కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన అన్నదాత సుఖీభవ పథకం భరోసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు రైతుల ఇళ్లకు వెళ్లి నీటి భద్రత, ప్రభుత్వ మద్దతు ధర గురించి వివరించి, రైతుల సమస్యలు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ రైతు ప్రభుత్వంగా మారిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతన్నలకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆశన్న, ఇమ్మానియేలు, ఆదాం, పెద్ద హనుమంతు, సిద్ధప్ప, మల్లి బసలదొడ్డి పాడేగల్ నరసప్ప, వెంకటేశ్వర్లు, యోహాను, గోవిందు పాల్గొన్నారు.



చిన్నకడబూరులో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి



బసలదొడ్డిలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున



జాలవాడిలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ యంకన్న. నౌలేకల్‌లో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

# మాక్ అసెంబ్లీలో ప్రతిభ చాటిన పవిత్రను అభినందించిన గ్రామస్థులు

**పెద్దకడబూరు, నవంబర్ 28 :**
రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన మాక్ అసెంబ్లీలో ప్రతిభ చాటిన పెద్దకడబూరు మండలం దొడ్డిమేకల గ్రామానికి చెందిన హెచ్ మురవణి జెడ్పీ పాఠశాలలో టెన్త్ చదువుతున్న పవిత్రను శుక్రవారం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ నేత శివరామరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పవిత్రకు శాలువా కప్పి సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మాక్ అసెంబ్లీలో తమ గ్రామానికి చెందిన టెన్త్ విద్యార్థినీ పవిత్ర ప్రతిభ చాటి మంత్రాలయం తాలూకా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడం ఎంతో గర్వ కారణమన్నారు. రాబోయే పవిత్ర ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత నిలవాలని ఆకాంక్షించారు. పవిత్రకు తమ గ్రామ పెద్దలు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మల్లేష్, వైసీపీ నాయకులు ఉరుకుంద, రామలింగప్ప, మధు, ఎరుకల వీరేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.



మాక్ అసెంబ్లీలో ప్రతిభ చాటిన పవిత్రను అభినందిస్తున్న దొడ్డిమేకల గ్రామస్థులు

# పూలే ఆశయాలు కొనసాగించాలి

## బహుజన సమైక్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రామతీర్థం అమరేష్..

**ఎమ్మిగనూరు, నవంబర్ 28:**
బీఎస్పీ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిఎస్-ఎస్ రాష్ట్ర నాయకుడు రామతీర్థం అమరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్రేష్ , బీఎస్పీ నాయకులు మంచాల లక్ష్మీనారాయణ, గుదిపి సామెల్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా, విద్య ఒక హక్కు, కులం మరియు లింగం మనల్ని విభజించని భారతదేశం గురించి కలలు కనే ధైర్యం చేసిన ఒక దార్శనికుడిని మనం గుర్తుచేసుకుంటామన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన అవిశ్రాంత పోరాటం, బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించడం, సమానత్వంపై ఆయన అచంచలమైన నమ్మకం మనకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. ప్రతి బిడ్డకు, ముఖ్యంగా ఆడపిల్లకు నాణ్యమైన విద్య లభించేలా చూడటం ద్వారాబీ వివక్షకు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా ు న్యాయం మరియు కరుణ మన దేశానికి నిజమైన స్తంభాలుగా ఉన్న సమాజాన్ని నిర్మించడం ద్వారా - ఆయన లక్ష్యానికి మనల్ని మనం తిరిగి అంకితం చేసుకుందామన్నారు. పూలే వారసత్వం ఈరోజు , రేపు మన చర్యలకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు." ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు బంగారప్ప, వీరేష్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు సుమాల చార్లెస్ బిఎస్ఎస్ నాయకులు ప్రసన్నకుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



పూలేకి నివాళులర్పిస్తున్న నాయకులు

# పెద్ద తుంబలం గ్రామాన్ని మండలంగా చేయాలని మోటార్ సైకిల్ ర్యాలీ

**ఆదోని నవంబర్ 28:**
ఆదోని నియోజకవర్గంలో ఉన్న పెద్ద తుంబలం గ్రామాన్ని మండల కేంద్రంగా మార్చాలని కోరుతూ ఆ గ్రామ ప్రజలు శుక్రవారం రోజు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మోటార్ సైకిల్ ర్యాలీని ఎలాంటి రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా రైతులు, గ్రామ యువకులు, ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు, ఈ ర్యాలీ ఆదోని వరకు సాగింది. అధికారులకు, వినతి పత్రాలు అందజేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పెద్ద తుంబలం గ్రామస్తులు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కోసిగి. నవంబర్ 28 :**
ప్రభుత్వ సంక్షేమ పథకలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణ రెడ్డి అన్నారు. శుక్రవారం కోసిగి మండల పరిధిలోని పల్లెపాడు గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి, వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రాలయం సొసైటీ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ ఉపయోగించుకొని ఆర్థికంగా బలపడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు రైతుల కోసం ఆలోచిస్తూ వ్యవసాయం, అనుబంధ శాఖలలో విప్లవాత్మక మార్పులు తీసుకొని రావడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రైతులకు 20 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికే 14 వేల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని బహిరంగ మార్కెట్లో ఉల్లి ధర పడిపోయినప్పుడు క్వింటాకు 1200 రూపాయలు ఇచ్చి రైతుల దగ్గర ఉల్లి కొనుగోలు చేయడం జరిగిందని, ఉల్లి పూర్తిగా నష్టపోయిన రైతులకు హెక్టార్ కి 50 వేల రూపాయలు నష్టపరిహారం కూడా త్వరలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.. గ్రామాలలో ప్రతి ఇంటిలో పశు సంపదను పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోసిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సి.నర్సారెడ్డి , కోసిగి సొసైటీ ప్రెసిడెంట్ అయ్యన్న, కోసిగి టిడిపి మండల అధ్యక్షులు రామిరెడ్డి, టిడిపి మండల నాయకులు రామకృష్ణ, వెంకటేశు , వీరేష్, జ్ఞానేష్, గ్రామ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



పల్లెపాడు గ్రామంలో నిర్వహించిన రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణ రెడ్డి ,రామిరెడ్డి, నర్సారెడ్డి

# ఎమ్మెల్సీ బిటి నాయుడికి న్యాయవాదుల సత్కారం

**ఆదోని నవంబర్ 28:**
ఆదోని బారో అసోసియేషన్ సంస్థ అధ్యక్షులు శ్రీరాములు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, సీనియర్ న్యాయవాది బిటి నాయుడుకు ఘనసత్కారం జరిగింది . ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు దేశాయ్ , విశ్వనాథ్ రెడ్డి శ్రీరాములు, తాయన్న, జీవన్ సింగ్, బద్రీనాథ్ ,భాస్కర్ రెడ్డి ,విరుపాక్షి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రెండవసారి నాయుడి ప్రతిభను గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఆదోని భార్ సోసియేషన్ న్యాయవాదుల సంఘంలో మెంబర్ కావడం సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో నాయుడు ఇలాంటి ఉన్నత పదవులు ఎన్నో చేపట్టాలని, రాష్ట్ర అభివృద్ధికి పేదోడు వాదాడుగా నిలవాలని అన్నారు. ఈమధ్య ప్రభుత్వం బెయిల్ తీసుకొచ్చె పోలీసు వ్యవస్థకు ఇవ్వడం బాధాకరమన్నారు. బెయిల్ తీసుకొచ్చే అధికారం న్యాయవాదులకే ఇంతకుముందు ఉందని, దానివల్ల ముఖ్యంగా నేరం చేసినవారికి నేరం చేయించుకున్నావా వారికి కూడా న్యాయవ్యవస్థలో పరిష్కారం జరిగే మంచి మార్గంలో వారిని నడిపే వారిని ఇప్పుడు పోలీస్ స్టేషన్లోనే రకరకాల మార్గాల్లో పరిష్కరించడం మంచి పద్ధతి కాదన్నారు. లా నేస్తం కింద ఈ ప్రభుత్వం వారు కూడా న్యాయవాదులకు కొంత గత ప్రభుత్వ వేసినట్టు కొంత డబ్బులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా న్యాయవాదుల్లో కూడా కొంతమంది నిరుపేదలు ఉన్నారని వారికి కూడా ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఇండ్ల నిర్మాణం జరగాలని కోరారు. ఆదోని జిల్లా కావాలని , ఆదోని జిల్లా ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. డాక్టర్ జి నల్లారెడ్డి మాట్లాడుతూ కళాకారులకు ఐడెంటి కార్డులు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కలిగించాలని, ప్రతి నాటకానికి కొంత ఆర్థిక సాయం చేయాలని, రచయితలకు పుస్తకముద్రంలో ఆర్థిక సహకారం చేయాలని, 50 ఏళ్లు వారికి పెన్షన్ సౌకర్యం కలిగిస్తాం అన్న ప్రభుత్వం ఇదివరకు కల్పించలేదని అన్నారు. ఈ డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ తాను మీలో ఒకడిని అని, ఇక్కడ గురువులు, సీనియర్ న్యాయవాదులు ఉన్నారన్నారు. వారితోపాటు ఎంతో కాలం ఇక్కడ న్యాయవాదిగా నేను పని చేశానన్నారు. ఆదోని బార్ అసోసియేషన్ సభ్యుడిని కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. న్యాయవాదుల సమస్యలు ఏమున్నా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ందుకు కృషి చేస్తానన్నారు. తప్పనిసరిగా సమస్యలన్నీ ముఖ్యమంత్రి, ఆయా శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



ఎమ్మెల్సీ బిటి నాయుడిని సన్మానించిన న్యాయవాదులు



బ్యాటింగ్ చేసి టోర్నీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి

# బీవీ మోహన్ రెడ్డి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ..

**ఎమ్మిగనూరు, నవంబర్ 28:**
ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ నీలకంఠేశ్వరస్వామి జాతర సందర్భంగా మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారు మరియు బీవీ మోహన్ రెడ్డి గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డిని భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత 9 ఏళ్ల నుంచి బీవీ మోహన్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మిగనూరు క్రీడాకారుల కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలంటే ఒక్క టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా స్వీకరించి ముందుకు పోవాలని సూచించారు. ఎమ్మిగనూరు క్రీడాకారుల పాటు అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ లో దాదాపు 130 జట్లు రావడం సంతోషకరమన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులను సూచించారు. అనంతరం కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్లు, క్రీడాకారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి. క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం



రైలు నుండి జారిపడి దుర్మరణం చెందిన ప్రయాణికుడు

# రైలు నుండి జారిపడి ప్రయాణికుడి దుర్మరణం

**కోసిగి, నవంబర్ 28 :**
కోసిగి రైల్వేస్టేషన్ డౌన్ ట్రాక్‌లో గుంతకల్లు వైపు నుండి రాయచూరు వైపుకు వెళుతున్న 16382 నెంబర్ గల పూణే ఎక్స్ప్రెస్ రైలు నుండి శుక్రవారం నాడు మధ్యాహ్నం ప్రమాదవశాత్తు జారిపడి ఒక గుర్తు తెలియని ప్రయాణికుడు దుర్మరణం చెందాడు. రైలు నుండి జారిపడి న వెంటనే కొనఊపిరితో ఉన్నట్లు భావించి కోసిగి రైల్వే గ్యాంగ్ మ్యాన్లు 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అయితే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న కోసిగి 108 సిబ్బంది రైలు నుండి జారిపడిన వ్యక్తిని పరిశీలించగా అప్పటికే చనిపోవడంతో రైల్వే ట్రాక్ పై ఉన్న మృతదేహాన్ని ప్లాట్ ఫామ్ మీదికి తరలించారు. మృతుని జేబులు గమనించగా ఆయన దగ్గర 12 వందల రూపాయలు డబ్బులు, ఒక మద్యం సీసా, రైలు టికెట్ ఉన్నట్లు తెలిసింది. టికెట్ లో గుంతకల్లు నుండి పూణే కు ప్రయాణిస్తున్నట్లు ఉంది. మృతుడు తెల్లని చొక్కా నీలం రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. మిగతా వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# రెండు మండలాలుగా ఆదోని విభజన

## అభ్యంతరాలు ఉంటే తెలపండి .. కలెక్టర్ సిరి..



**ఆదోని నవంబర్ 28:**
ఆదోని మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చే గెజిట్ నోటిఫికేషన్ విడుదలలిచేసినట్లు జిల్లా కలెక్టర్ సిరి తెలిపారు. ఆదోని, పెద్దహరివాణం రెండు మండలాలుగా విభజనలిచేశారని ఆమె పేర్కొన్నారు. ఆదోని హెడ్ క్వార్టర్ గా ఆదోని మండలంలో 29 గ్రామాలు, పెద్దహరివాణం హెడ్ క్వార్టర్‌గా పెద్దహరివాణం మండలంలో 17 రెవెన్యూ గ్రామాలతో గెజిట్ నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే 30 రోజుల్లోపు కర్నూలు జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా తెలియచేయవచ్చున్నారు.

# నియోజకవర్గానికి ఒక రైతు బజార్

**ఆదోని నవంబర్ 28:**
నియోజకవర్గానికి ఒకరైతుబజారు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ని ఆదేశించారు. రైతుబజారు ఏర్పాటుకు నియోజ కవర్గం కేంద్రంలో కనీసం అర్థ ఎకరా నుంచి ఎకరా భూమి గుర్తించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు కర్నూలు, ఆదోనిలో మాత్రమే రైతుబజార్లు నిర్వహిస్తున్నారు. ఎమ్మిగనూరు మార్కెట్ యార్డులో రైతుబజారుకు భూమిని ఎంపిక చేశారు. ఇందులో రైతుబజారు నిర్మాణానికి మార్కెటింగ్ ఇంజనీరింగ్ అధికారులు ఎస్టిమేట్లు వేస్తున్నారు. ఆలూరు, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటుకు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కోడుమూరు నియోజకవర్గానికి సంబంధించి గూడూరులో భూమిని గుర్తించనున్నారు



ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరిస్తున్న టిడిపి ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి

## ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ

**బద్వేల్ , నవంబర్ 28:**
బద్వేల్ టిడిపి ఆఫీసులో శుక్రవారం టిడిపి ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై వచ్చిన అర్జీలపై సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ముఖ్యంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలోని సీసీ రోడ్లు, సురేంద్ర నగర్ లో సీసీ రోడ్లు నిర్మించాలని మహిళలు ఇచ్చిన ఫిర్యాదును తక్షణమే స్పందించి అధికారులతో ఫోన్ చేసి మాట్లాడి అధికారులను అక్కడికి వెళ్లి చూసి వీలైనంత త్వరగా రోడ్లను వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి , బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న తదితరులు పాల్గొన్నారు.

## గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా రాష్ట్ర శకటం

**విజయవాడ, నవంబర్ 28:**
గోవాలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం-2025 ను నవంబర్ 20 నుండి 28 వరకు నిర్వహిస్తున్నారని ఇందులో మన రాష్ట్రం తరపున ప్రత్యేక శకటం 20 వ తేదీన నిర్వహించిన ప్రారంభోత్సవ పెరోడ్ లో ప్రదర్శించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర టీ.వి, నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ ప్రసార మంత్రిత్వ శాఖ సెక్రెటరీ సంజయ్ జాజు ఆహ్వానం మేరకు 20 నవంబర్ 2025 నుండి గోవాలో ప్రారంభమైన అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్రం నుండి 50 వసంతాలు పూర్తి చేసుకున్న ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర టి.వి మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ నుండి మొట్టమొదటిసారిగా The Hear Beat of Indian Cinema and Tourism థీమ్ తో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీ, నటులతో ప్రత్యేక ఆకర్షణతో చిత్రోత్సవాల పెరేడ్ లో కనువిందు చేశాయన్నారు. రాష్ట్రంలోని సినిమా షూటింగ్ లొకేషన్లకు సంబంధించిన ఛాయా చిత్రాలను ఉదాహరణకు గండికోట, అరకు, బొర్రా గుహలు, పాపికొండలు, లేపాక్షి నంది, క్యాపిటల్ సిటీ అఫ్ అమరావతి, ఎర్రమట్టి దిబ్బలు తదితర అందమైన అటవీ పర్యాటక ప్రాంతాలను శకటంలో ప్రదర్శించారన్నారు.



జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన నేతలు

## జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు

**రామకుప్పం,నవంబర్ 28:**
జ్యోతిరావు పూలే చిత్రపటానికి కూటమి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన 135వ వర్ధంతి పురస్కరించుకొని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పేద ప్రజల ఆశయాల కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, మండల మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, కామరాజు నాయక్, సీతాపతి, శ్రీనివాసులు రెడ్డి, రవి రెడ్డి, రామకృష్ణప్ప, రఘు, సతీష్, విజయ్ రెడ్డి ,అవినాష్ రెడ్డి, ఆదిల్, సత్తి, అలివేలమ్మ, అల్లి శీన ,బాలరాజు, సుబ్రహ్మణ్యం, మంజునాథ్, నిసార్,అమర్, చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రామకుప్పం, నవంబర్ 28:**
రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని టిడిపి యూనిట్ ఇంచార్జ్ మునిరెడ్డి ,పంచాయతీ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బగళనత్తం గ్రామంలో ఇంటింటికి వ్యవసాయ సాగుపై కరపత్రాలను అందజేశారు. యూరియా వినియోగం తగ్గింపు సేంద్రియ వ్యవసాయం, సమర్థవంతమైన నీటి వినియోగం, ప్రకృతి వ్యవసాయం వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు. డ్రిప్ పరికరాలు, ఎరువులు, విత్తనాలు, గోకులం షెడ్లు, వ్యవసాయ పనిముట్లు రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు సరఫరా చేస్తున్నారన్నారు. పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి ,బాల కృష్ణారెడ్డి, సేవా కేంద్రం సిబ్బంది మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న నేతలు

# ఆషికాష్, స్లీప్‌వెల్ బ్రాండ్ అగరుబత్తులు వాడరాదు

### ఏడిఏ, క్రిష్ణమూర్తి ..

**మైదుకూరు, నవంబర్ 28:**
మైదుకూరు పట్టణంలోని పలు ఏజెన్సీస్ మైదుకూరు వ్యవసాయ శాఖ సంచాలకులు , యం. కృష్ణమూర్తి మైదుకూరు మండల వ్యవసాయ అధికారిఈ.బాలగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కేశవ ఏజెన్సీస్, కడప రోడ్, మైదుకూరు కరేముల్లా ఏజెన్సీస్, నంద్యాల రోడ్, మైదుకూరు దుకాణాలలో ఆషికాష్ కంపెనీ తయారు చేసే స్లీప్‌వెల్ అగరు బత్తులు అమ్మకాలు, వాటి నిల్వలను సోదా చేశారు.. ఆషికా కంపెనీ స్లీప్ వెల్ అగరు బత్తులు లేనట్లుగా నిర్ధారించుకున్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ ఏడి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆషికా కంపెనీ స్లీప్ వెల్ అగరు బత్తుల లో ప్రాణాంతకమైన మేపర్ ఫ్లూత్రిన్ అనే పురుగు ముందు అవశేషాలు ఉన్నట్లుగా ల్యాబ్ ద్వారా నిర్ధారణ అయిందని కావున ప్రజానీకం ఈ కంపెనీకి సంబంధించిన అగరు బత్తులను (లావెండర్ ఆహ్లాదకరమైన ధూపం కర్రలు) వాడరాదని తద్వారా శ్వాస కోస వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చివరిగా ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని కావున యావత్ ప్రజానీకం దీని బారిన పడకూడదని ఆయన ప్రజలను ఉద్దేశించి తెలిపారు .అదేవిధంగా సూపర్ మార్కెట్, దుకాణదారులకు ఇటువంటి అగరు



దుకాణాలలో తనిఖీ చేస్తున్న ఏడి ఏ కృష్ణమూర్తి

బత్తులను అమ్మరాదని అమ్మినట్లయితే క్రిమి సంహారక చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఏజెన్సీస్ మరియు సూపర్ మార్కెట్ దుకాణదారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మైదుకూరు మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

# చింతకుంటలో రైతన్న మీకోసం కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి అమర్నాథ రెడ్డి ..

**దువ్వూరు, నవంబర్ 28:**
రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా చింతకుంట గ్రామం మరియు మీర్జాగాని పల్లె గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సూచనలిస్తూ జొన్న,మొక్కజొన్న, సజ్జ పంటలు విత్తనోత్పత్తి కింద సాగు చేసే రైతులు కంపెనీలు మరియు ఆర్గనైజర్ల ద్వారా అగ్రిమెంటు తీసుకున్న తర్వాతే సాగు చేయాలని కంపెనీలు చెప్పే విధంగా దిగుబడి పొందలేకపోయినా చట్టరీత్యా రైతు నష్టపరిహారం పొందేదానికి వీలుంటుంది.ప్రభుత్వం తెలియజేసిన పంచ సూత్రాలను రైతులకు వివరించి డిసెంబర్ ఐదో తారీకు నుంచి రబి పంటకాలం లో సాగుచేసిన మినుము, మొక్కజొన్న, జొన్న, వేరుశనగ ఎండ కారు వరి మరియు ఇతర పంటలు పంట నమోదు చేసుకునే అవకాశం ఉందని త్వరలోనే ఆ పంటలకు బీమా చేసుకునే అవకాశం కూడా వస్తుందని ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకొని పెట్టుబడి తగ్గించి అధిక



రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఏవో, రైతులు

దిగుబడి సాధించి రైతన్న ముందుకు సాగాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నగేష్, మిరియు రైతులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాలు, మహిళా చట్టాలపై అవగాహన

### సిఐ దస్తగిరి..

**ముద్దనూరు, నవంబర్ 28 :**
రహదారుల ప్రమాదాలపై, మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సిఐ దస్తగిరి పేర్కొన్నారు. జిల్లా సూపర్ డెండెంట్ పోలీస్ అధికారి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు స్థానిక ప్రజలు వాహనాలు రద్దీగా తిరుగాడుతున్న ప్రాంతాలలో సీఐ దస్తగిరి ఆధ్వర్యంలో రహదారుల ప్రమాదాల,మహిళా భద్రతపై వివిధ ప్రాంతాల్లో పోలీసులు



అవగాహన కల్పిస్తున్న సిఐ దస్తగిరి, పిబ్బంది




అవగాహన కల్పిస్తున్న సిఐ దస్తగిరి, పిబ్బంది

విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీసులు పోస్టర్లను ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ (మహిళలు కానీ పురుషులు కానీ పిల్లలు కానీ) ఆపద, అత్యవసర సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసిన నెంబర్ల గురించి రద్దీగా ఉన్న పొలంతాలలో వాటిని గురించి వివరించారు.డయల్ 112 (అత్యవసర సహాయం)చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ),గృహ హింస 181, (మహిళ వేధింపులు) 1091,సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930 సైబర్ మిత్ర తదితర టోల్ ఫ్రీ నెంబర్ల గురించి అవగాహన కల్పించారు

## ఐడల్ గంధర్వ పురస్కారాలు

**విశాఖపట్నం, నవంబర్ 28:**
మన అమెరికా తెలుగు సంఘం (మాటా) ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు ఘంటశాల శతజయంతి సందర్భంగా డాబా గార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో " ఐడల్ గంధర్వ జాతీయ అంతర్జాతీయ పురస్కార ప్రదానోత్సవం -2025 కడు వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మన అమెరికా తెలుగు సంఘం నుండి. దాము గేదల అధ్యక్షులు ,పి.నాగేశ్వరరావు సంచాలకులు ,బి.శ్రీమన్నారాయణ సంచాలకులు లక్ష్మీ నారాయణ సంచాలకులు రాంబాబు సంచాలకులు హాజరయ్యారు. సంగీత సామ్రాట్ డా.టి.శరచ్చంద్ర సారథ్యంలో ఘంటశాల గానామృతము జరిగింది.." నమో వెంకటేశ" పాటతో సభ ప్రారంభమైంది.ఈ వేదిక పై డాక్టర్ మీగడ రామలింగ స్వామి, యస్.ఫణిస్వామి, పెద్దిరెడ్డి వెంకట సుధాకర్ ,యమ్.సాయిసుప్రియ, కొత్తపల్లి సీతారాం, మధు అన్నా ఐడల్ గంధర్వ పురస్కారాలు -2025 అందుకున్నారు.ఈ సభకు అతిథిగా లీడర్ పత్రికాధిపతి, రైటర్స్ అకాడమి చైర్మన్ వి.వి.రమణమూర్తి, హాజరయ్యారు




.అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం విశాఖపట్నం లో నిర్వహించి, వివిధ రంగాలలో సేవాలందిచిన వారికీ అవార్డు లు ఇవ్వటం అభినందనీయమన్నారు.శరచ్చంద్ర కృషిని కొనియాడారు. వ్యాఖ్యాతలుగా మంజుల ,సౌమ్య వ్యవహరించారు, కార్యవర్గ సభ్యులు మేడా మస్తాన్ రెడ్డి,వర్రే నాంచారయ్య,సిహెచ్ చిన సూర్యనారాయణ,డి.వి.ఆర్కె రావు యమ్.వి . శ్రీనివాస్ రెడ్డి , రావి గోపి కృష్ణా సభా నిర్వహణలో పాల్గొన్నారు.

# కురవంక ఉపసర్పంచ్‌పై నెగ్గిన అవిశ్వాసం

### పదవి నుంచి వైదొలిగిన భారతినాయుడు.. సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఆమోదం ..

**మదనపల్లె, నవంబర్ 28 :**
మదనపల్లె మండలం కురవంక ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆ పదవి నుంచి భారతినాయుడు వైదొలిగారు. పంచాయతీ వార్డు సభ్యురాలిగా ఎన్నికైన భారతినాయుడును చదువుకున్న మహిళగా సర్పంచ్ పసుపులేటి చలపతి, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఉపసర్పంచ్ పదవికి ఎన్నుకున్నారు. వరుసగా సమావేశాలకు హాజరు కాకుండా, ప్రజాస్వామ్య విరుద్ధంగా పంచాయతీ పాలనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటూ ఉన్నవి లేనట్టుగా.. లేనివి ఉన్నట్టుగా ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేయడం, చెక్ పవర్ రద్దు అయిందని ప్రచారం చేస్తుండటంతో పంచాయతీ పరువు తీస్తున్న వైస్ సర్పంచి భారతినాయుడుపై అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించారు. ఆమెను పదవి నుంచి తప్పించి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని వార్డు సభ్యులు నాలుగురోజుల కితమే మదనపల్లె సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారు. దీనిపై శుక్రవారం మదనపల్లె మండలం కురవంక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి అధ్యక్షతన పంచాయతీ సమావేశం నిర్వహించారు. పదిమంది వార్డు సభ్యులు కలిసి ఉపసర్పంచ్ భారతికి వ్యతిరేకంగా ఓట్లు వేశారు. సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సమక్షంలో ఈ అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గింది. కొత్త ఉప సర్పంచిని ఎన్నుకునేందుకు జిల్లా కలెక్టర్‌కు సిఫారుసు చేస్తున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. అనంతరం సబ్



కురవంక వైస్ సర్పంచ్‌పై అవిశ్వాసం తీర్మానం నిర్వహించిన సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి, సర్పంచ్ పసుపులేటి చలపతి

కలెక్టర్ మాట్లాడుతూ కురవంక ఉపసర్పంచ్ అవిశ్వాస తీర్మానం నివేదికను అన్నమయ్య జిల్లా కలెక్టరుకు పంపిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా వైస్‌సర్పంచి ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామని సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి వెల్లడించారు త్వరలోనే వార్డు సభ్యుల సమక్షంలో నూతన ఉప సర్పంచిని ఎన్నుకోవడం జరుగుతుందని సర్పంచ్ చలపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎంపీడీవో తాజ్‌మస్రూర్, డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పవన్ కుమార్, గిరిధర్, సర్పంచ్ పసుపులేటి చలపతి, వార్డు సభ్యులు కృష్ణమూర్తి, షాజహాన్ బాషా, చంద్రకళ, గుల్జార్, అనిత, శ్రీనివాసులు, చంద్రిక, గులాబ్ జాన్, నాగరాజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పూలే వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న నాయకులు

## పూలే జీవితం ప్రపంచానికే ఆదర్శం

### బీఎస్పీ జిల్లా ఇంచార్జి డియస్ జయరామ్ ..

**దువ్వూరు, నవంబర్ 28:**
దువ్వూరు బీఎస్పీ కార్యాలయం నందు బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ ఆధ్వర్యంలో మహాత్మా పూలే 135 వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్ జయరామ్ మాట్లాడుతూ పూలే స్త్రీల హక్కుల కోసం పోరాడారు. ఆయన సతీసహగమనాన్ని, బాల్యవివాహాలను, విధవా వివాహాలను వ్యతిరేకించారు. ఆయన స్త్రీలకు విద్యను అందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. పూలే కుల వ్యవస్థను వ్యతిరేకించారని, ఆయన అస్పృశ్యతను, కుల వివక్షను తొలగించడానికి పోరాడారు. ఆయన దళితులకు, స్త్రీలకు విద్యను అందించడానికి ప్రయత్నించారన్నారు. . అటువంటి మహనీయుని బాటలో ప్రతి పౌరుడు నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల కార్యదర్శి బొంతపల్లి మునిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ, మండల కోశాధికారి సి. వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏలకు జనసేన పార్టీ ఇచ్చిన హామీ వెంటనే అమలు పరచాలి

### మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతి .. వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం..

**బద్వేల్ , నవంబర్ 28:**
రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లు సుమారు 20 వేల మంది ఉన్నారని జనసేన పార్టీ ఎన్నికల సందర్భంగా వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీ ప్రకారం ఎన్నికల మేనిఫెస్టో ను వెంటనే అమలు చేసి ఆదుకోవాలని కోరుతూ ఏపీ వీఆర్ఏ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం. ఆధ్వర్యంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ విజయవాడ నగరం కానూరులోని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కేంద్ర కార్యాలయం నందు ఆయనను ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంతో ప్రతిష్టాత్మమైన రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లు దశాబ్దాలు కాలంగా ప్రభుత్వాలను నమ్ముకుని గ్రామాలలోని ప్రజలకు. ప్రభుత్వానికి. ప్రధానంగా రైతులకు. మధ్య వారధిగా ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నో దశాబ్దాలు గడిచినా ఎన్ని ప్రభుత్వాలు మారినా వీఆర్ఏ ల జీవితాలలో ఎలాంటి మార్పు లేదు. క్షామం తప్ప సంక్షేమం లేదు. కుటుంబాలు ఇంటిల్లిపాదీ అర్ధాకలి తో జీవణం గడుపుతన్నామని . మా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే దశాబ్దాల కాలంగా తిష్ట వేసి ఉన్నాయని వారు వాపోయారు.
ప్రభుత్వాలకు రాత్రి. పగలు. అనే తేడా లేకుండా చావు పుట్టుకల సమాచారం మొదలుకొని అన్ని పనులకు వీఆర్ఏ కీలకం.పకృతి వనరులు. ప్రమాద విపత్తులు. పంటల భీమా. భూకొలతలు. రీ సర్వే. చివరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసే రేషన్ షాపు ఇన్చార్జి డీలర్లుగా కూడా విఆర్ఎ లు పని చేస్తున్నారని తెలిపారు. వీఆర్ఏ లు ఎక్కువ శాతం.ఎస్సీ.ఎస్టీ. బిసి.ముస్లిం.మైనార్టీ.వర్గాలకు చెందిన పేదవారే. వీరు కటిక పేదరికంతో.దారిద్రంతో. కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. వీఆర్ఏ వ్యవస్థలో ఎదుగు. బొదుగు. లేక ఎటూ వెళ్లలేక నిశ్చేస్టులై కన్నీటి పర్వతమవుతున్న వారు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. 8 సంవత్సరాలు నుండి జీతం లో పెంపుదల లేదని. కేవలం ? 11000 రూపాయలు జీతం తో కుటుంబాల గడవడం కష్టతరంగా ఉందని వాపోయారు. విఆర్ఎ లు విధులు నిర్వహించే క్రమంలో పాముకాటుకు గురై మరణించడం. రీ సర్వేలో భాగంగా విద్యుత్తు (కరెంటు) వైర్లు తగిలి మరణించడం. పని ఒత్తిడి కారణంగా రోడ్డు ప్రమాదాలకు గురై మరణించడం. కార్యాలయం నందు రాత్రి విధులు నిర్వర్తిస్తూ మరణించడం. కారణంగా ఉద్యోగ భద్రత. ఆర్థిక భద్రత లేక తీవ్రమైన నష్టాన్ని చవి చూస్తూ కన్నీరు కార్చడం తప్ప మిగిలింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఆనాటి ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారు పెంచి ఇచ్చిన వేతనంతోనే సరిపెట్టుకుంటూ నేటికీ ఎదురుచూస్తూ జీవనం గడుపుతున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలపై సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని కోరుతూ ఉద్యోగుల ఆకాంక్షల మేరకు ఏర్పడిన కూటమి ప్రభుత్వం యొక్క స్పందన కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీఆర్ఏ లు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని ఆకాంక్షించారు. వీఆర్ఏ లను 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ "పే -స్కేల్" ఇవ్వాలనిచ నామినీ వీఆర్‌ఏలను వెంటనే రెగ్యులర్ చేయాలని, ఖాళీలు ఏర్పడి దీర్ఘకాలికంగా భర్తీ చేయని వాచ్ మెన్. అటెండర్. చైన్ మెన్. డ్రైవర్లు. వీఆర్ఓ. పదోన్నతులు వెంటనే కల్పించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో జెఏసి రాష్ట్ర కమిటీ సభ్యులు నెల్లూరు సురేష్. మచ్చల అంకయ్య. తదితరులు పాల్గొన్నారు.



మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతిపత్రం ఇస్తున్న వీఆర్ఏ నేతలు,

## టెలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన వర్షా నేపాక్‌కు సన్మానం

**ఎల్ఎన్ పేట, నవంబర్ 28:**
లక్ష్మీ నర్సు పేట మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో టెలెంట్ టెస్ట్ విజేత వర్షా నేపాక్ ను శుక్రవారం సన్మానించారు.లక్ష్మీనర్సుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న వర్షా నేపాక్ గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా నియోజకవర్గం స్థాయి వ్యాసరచన, రాధా గోవింద టెలెంట్ టెస్ట్ పోటీలో ప్రతిభ కనబరిచారు. దీంతో వర్షా నేపాక్ ను సన్మానం చేసి జ్ఞాపిక,నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి లయన్.డా.ఎం.కె.మిశ్రో, లక్ష్మీ నర్సు పేట పాఠశాల కాంప్లెక్స్ ఛైర్మన్ వై.సింహచలం మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి, గ్రామ రెవిన్యూ అధికారి రమణమ్మ ఉపాధ్యాయులు ఎన్.రామరావు,టి.ఉపేంద్ర గ్రామ సచివాలయ ఉద్యోగులు నీలిమ,మనోజ్, రోజా,వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీకాంత్, లక్ష్మణరావు,బాలలు హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ డా.జి.దామోదర్, కో-కన్వీనర్ ఎస్.స్వర్ణ కుమారీ తదితరులు పాల్గొన్నారు



వర్షా నేపాక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా పర్యటన

**గుత్తి, నవంబర్ 28:**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధుల్లో గల నేసేవీధి, 12, 13వ బ్లాకులలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా సిబ్బందితో కలిసి పర్యటించారు. నేసేవీధిలో గత కొంతకాలంగా తాగు నీటి సమస్య మరియు పారిశుధ్య సమస్యలు పరిష్కారం కావడం లేదని కాలనీ ప్రజలు గతంలో అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. అందులో భాగంగానే గురువారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నందు పలువురు వార్డు సభ్యులు మున్సిపల్ అధికారులు కనీస బాధ్యతగా వ్యవహరించడం లేదని తాగునీరు విద్యుత్తు పారిశుద్ధ సమస్యలు వీధికుక్కల సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. దీంతో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా తన సిబ్బందితో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని ఆయా అవార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డులకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


వీధుల్లో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా


వీధుల్లో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా

## ప్రభుత్వ వైద్యశాలల ప్రైవేటీకరణకు అంగీకరించం

**కణేకల్, నవంబర్ 28:**
ప్రభుత్వ వైద్యశాలలను ప్రైవేటీకరణకు ఎంత మాత్రం అంగీకరించబోమని మండల వైసీపీ నాయకులు అన్నారు. మండల పరిధిలోని బిదురకొంతం గ్రామంలో రచ్చబండ, కోటి సంతకాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీన ర్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలను పి ఫోర్ విధానం పేరు చెప్పి ప్రవేటికరణకు కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని ఈ ప్రైవేటీకరణ ఎట్టి పరిస్థితుల్లో ను అంగీకరించబోమని అన్నారు. కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అరా కొరగా నెరవేరుస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ప్రజలకు ఈపాటికె అర్థం అయిందన్నారు . ప్రజలకు అన్ని విధాలుగా అండదండ గా ఉండేది వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని గుర్తించారన్నారు. కోటి సంతకాల కార్యక్రమం దిగ్విజయంగా మండలంలో కొనసాగుతు%శీ%దన్నారు.కోటి సంతకాల సేకరించి గవర్నర్ కు అందించి ప్రైవేటీకరణకు పూర్తిగా వైసిపి ప్రభుత్వం వ్యతిరేకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాలేరి రాజగోపాల్ రెడ్డి, కలేకూర్తి చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

## కేజీబీవీలో బేటి బచావో బేటి పడావోపై అవగాహన

**ఆత్మకూరు, నవంబర్ 28 :**
ఆత్మకూరు కేజీబీవీలో మహిళలు, బాలికలపై హింసను రూపుమాపాలి అన్న అంశంపై జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశాల మేరకు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ. అరుణ కుమారి ఆధ్వర్యంలో "బేటి బచావో బేటి పడావో " నినాదంలో భాగంగా విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అమ్మాయిలకు హింస అంటే ఏమిటి, అది కుటుంబ హింసనా?లేదా సమాజ హింసనా, దానిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఎలాంటి హెల్ప్ లైన్ నెంబర్లను ప్రవేశపెట్టిందని దాని ద్వారా అందే సేవలను వివరించారు. (1098,181,100,) అలాగే బాల్య వివాహాలు వాటి నష్టాల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు . కేజీబీవీ లో గల విద్యార్తినులకు ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నవంబర్ 25 నుండి డిసెంబర్ 15వ తేదీ వరకు అనంతపురం జిల్లాలో గల అన్ని కేజీబీవీ లలో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు ఎంఈఓ2 రామాంజనేయులు ,కేజీబీవీ ఎస్ ఓ లీమా రోస్, ఒఎస్సీ సెంటర్ అడ్మిన్ శాంతామణి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కౌన్సిలర్ సురేష్ కుమార్, ఓఎస్సీ కేస్ వర్కర్ దుర్గమ్మ,జీఎం ఎస్ కే రేష్మా , అంగన్వాడీ వర్కర్లు, కేజీబీవీ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.


బేటి బచావో బేటి పడావోపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు


గ్రామంలో నీటి తొట్టి, మురికి కాల్వను పరిశీలిస్తున్న అధికారి శ్రీనివాసులు సిబ్బంది

## భోగాలకట్టలో విషజ్వరాలపై అవగాహన

### తాడపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు..

**యాడికి, నవంబర్ 28 :**
యాడికి మండలం భోగాలకట్ట గ్రామంలోజిల్లా మలేరియా అధికారి డి.ఓబులు ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయలచెరువు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజన్. డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నగురూరు సచివాలయం, భోగాల కట్ట గ్రామంలో ఫ్రైడే డ్రైడ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే కార్యక్రమం నిర్వహించాలన్నారు. నీటితోట్లను శుభ్రంగా కడుక్కొని ఒక గంట ఆరబెట్టిన తర్వాత తొట్లలో నీరు నింపుకోవాలన్నారు. బోదకాలుతో బాధపడుతున్న లక్ష్మీదేవికి వైద్యం అందించారు. 104లో వచ్చిన రోగులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రత గురించి వివరించారు. గ్రామంలో తొట్లను పరిశీలించి తొట్లలో ఉన్న లార్వాను తొలగించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్, రికార్డులను పరిశీలించారు. జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్ ,రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేల్ సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్ , ఏఎన్ఎం శివగంగ, ఆశ కార్యకర్త వసంతచ 104 సిబ్బంది అనిల్, బాలాజీ నాయుడు పాల్గొన్నారు.


ప్రజలకు 104 వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అప్పయ్య


భోగాలకట్ట గ్రామంలో ఇంటింటికి వెళ్లి జ్వరాలపై ఆరా తీస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు.

## అరటి సాగులో మెళుకువలు పాటిస్తే అధిక దిగుబడులు

### ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనుంజయ..

**బెళుగుప్ప, నవంబర్ 28:**
అరటి సాగులో మెళుకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనుంజయ పేర్కొన్నారు. శుక్రవారం బెళుగుప్ప మండలం పరిధిలోని గంగవరం గ్రామంలోని అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ పై ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనుంజయ, ఉద్యాన శాఖ అధికారి కృష్ణ తేజ అరటి సాగు చేసిన రైతులతో కలసి అరటి మొదటి, రెండవ పంట కోత జరుగుతున్న తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ అరటిపంట ప్రస్తుతం కిలో ఐదు నుంచి ఆరు రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు కానీ అరటి నాణ్యతతో ఉంటే 8 నుంచి 11 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులకు తెలిపారు. బనానా క్వాలిటీ ఇంప్రూవ్మెంట్, ప్లాంట్ ప్రొటెక్షన్ మెసెర్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించి సిగటక ఆకుమచ్చ తెగులుపై రైతులకు సూచనలు ఇచ్చారు. తెగులు ప్రారంభ దశలో పసుపు మచ్చలు ఏర్పడి తర్వాత బూడిద గోధుమ రంగుకు మారి ఆకులు ఎండిపోతాయని వివరించారు. ఇది సోకకుండా ఉండాలంటే తోటలో కలుపు మొక్కలను తొలగించడమే కాకుండా నీరు నిల్వ లేకుండా నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. తెగులు వ్యాప్తి మొదలైనప్పుడు మొదటి పిచికారి ప్రొపీక్ కొనజోల్ వన్ ఎం.ఎల్ లీటర్ నీటికి, రెండవ పిచికారి కార్బేండాజిమ్ం మ్యాంకోజబ్ 1గ్రా / లీ నీటికి, మూడవ పిచికారీ ప్రొపికొనాజోలు, మ్యాంకోజెబ్ మిశ్రమం 1.4 గ్రా /లీటర్ నీటికి, ఐదవ పిచికారీ పైరాక్లోస్ట్రోబిన్ 133 ఎపోనికొనాజోల్ 50 ఎస్.ఇ మినరల్ ఆయిల్ పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనుంజయ, ఉద్యాన శాఖ అధికారి కృష్ణ తేజ, ఏపీఎంఐపి అధికారి మల్లేష్,ఆర్ఎస్ కే సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.


గంగవరంలో అరటి తోటలను పరిశీలించి సలహాలు ఇస్తున్న ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనుంజయ, ఉద్యాన శాఖ అధికారి కృష్ణ తేజ


గంగవరంలో అరటి తోటలను పరిశీలించి సలహాలు ఇస్తున్న ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనుంజయ, ఉద్యాన శాఖ అధికారి కృష్ణ తేజ

## సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలి

### ఇంచార్జ్ సీఐ.రామసుబ్బయ్య..

**యాడికి, నవంబర్ 28 :**
సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలని ఇంచార్జ్ సీఐ.రామసుబ్బయ్య అన్నారు. యాడికి మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఇంచార్జ్ సీఐ రామసుబ్బయ్య పోలీసులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఆయా సమస్యాత్మ గ్రామాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచాలని , మండలంలో అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపాలనేది పోలీసుల కర్తవ్యమని , గ్రామాలలో గొడవలకు కారణమయ్యే వ్యక్తులను ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయాలని , ప్రజలు పోలీస్ స్టేషన్ వద్ద సమస్యల కోసం వచ్చినప్పుడు వారి సమస్యలు విని పరిష్కారం చేసేటట్టు చూడండి లేదా పై సాయి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహన కలిగించాలని మద్యం తాగి వాహనాలు నడప రాదని తదితర పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సమావేశంలో ఎస్సై వెంకటరమణయ్య. ఏఎస్ఐ విజయ్ గౌరీ. వెంకటేష్. హెడ్ కానిస్టేబుల్ శివ గౌడ్. రంగనాయకులు. పలువురు పోలీసులు పాల్గొన్నారు.


యాడికి పోలీస్ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఇంచార్జ్ సీఐ రామసుబ్బయ్య

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, నవంబర్ 28 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో శుక్రవారం తిప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఉమ్మడి జయరాం రెడ్డి, కుమారుడు ఉమ్మడి సునీల్ కుమార్ రెడ్డి, నూతన గృహప్రవేశం శుభ సందర్భముగా ఆశ్రమంలోని నిరాశ్రయులందరికీ అన్నదానం చేయాలని, ఆశతో వృద్ధులందరికీ స్వీట్లు పంచిపెట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్,ఆశ్రమంలోని వారు కృతజ్ఞతలు తెలిపారు.


ఆగాపే ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## జర్నలిస్టుల అక్రిడిటేషన్లు మరో రెండు నెలలు పొడిగింపు

**విజయవాడ, నవంబర్ 28:**
రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు పొడిగించింది. డిసెంబర్ 1 నుండి 2026 జనవరి 31 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే.ఎస్. విశ్వనాథన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నవంబర్, 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మరో రెండు నెలలు పాటు పొడిగించామన్నారు.

## బాలికలకు భరోసా ఇస్తే దేన్నైనా సాధించగలరు

### బాలికలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలి..
### బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిది...
### ప్రభుత్వ ప్రత్యేక చట్టాలతో బాలికలకు రక్షణ..
### శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.ఆర్ శ్రీదేవి..
### చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి..
### ఎంపీడీవో లక్ష్మీనారాయణ..
### టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున...
### ట్రైనీ ఎస్సై మహేష్..

**బెళుగుప్ప, నవంబర్ 28:**
బాలికలకు భరోసా ఇస్తే వారు దేన్నైనా సాధించగలరని, అన్ని రంగాల్లో విజయాలు సాధించే శక్తి బాలికలకు ఉందని మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.ఆర్ శ్రీదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి , టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ట్రైనీ ఎస్సై మహేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బెళుగుప్ప కేజీబీవీ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణకుమారి ఆదేశాల కేజీబీవీ ప్రిన్సిపల్ నాగరత్నబాయి అధ్యక్షతన మేరకు బేటి బచావో - బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాలికల రక్షణ విద్య మరియు చట్టపరమైన అవగాహన పెంపును లక్ష్యంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.ఆర్ శ్రీదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ట్రైనీ ఎస్సై మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల రక్షణ విద్య మరియు చట్టపరమైన అవగాహనకు పెద్దపీట వేసిందన్నారు. బాలికలను ప్రోత్సహిస్తే, వారికి భరోసా ఇచ్చామంటే దేన్నైనా సాధించగలుగుతారన్నారు. బాలురతో పాటు బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ముఖ్యంగా నేడు సమాజంలో బాల్యవివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. చిన్న వయసులోనే బాలికలకు వివాహం చేయడం పట్ల వారి ఆరోగ్యంతో పాటు, వారి మేధాశక్తి కూడా వారి మేధాశక్తి కూడా నశించిపోతుందన్నారు. బాల్యవివాహాలను నిర్మూలించాలంటే ముందుగా బాలికలే అవగాహనతో ముందుకు రావాలన్నారు. మీరు సురక్షితంగా ఉండటమే మాత్రమే కాదని, మీ చుట్టూ ఉన్న వారిని కూడా రక్షించగల శక్తి మీలో ఉండాలన్నారు. ప్రభుత్వం బాలికల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, గర్భస్థ పిండం నుంచే మహిళలకు అనేక పథకాలను అందిస్తుందన్నారు. ఏ గ్రామంలోనైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే, వెంటనే అధికారులకు నాయకులకు తెలియజేయాలన్నారు. బాలికలు ఆన్లైన్ గేమ్స్, ప్రమాదకర సోషల్ మీడియా కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఎటువంటి ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ వేధింపులు ఎదురైన వెంటనే 112,100,2098 నెంబర్లకు కాల్ చేయాలన్నారు. పోలీస్ శాఖ వెంటనే స్పందిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అనంతపురం ని బాల్యవివాహాలు లేని జిల్లాగా రూపొందించడమే లక్ష్యంగా ఉన్నారన్నారు. అనంతరం బాలికల ప్రతిభను వెలికితీయడానికి పాటలు, ఆటల పోటీలు నిర్వహించి సర్టిఫికెట్లు మరియు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సిస్ సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.ఆర్ శ్రీదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ట్రైనీ ఎస్ఐ మహేష్, ప్రిన్సిపాల్ నాగరత్నబాయి, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ సిహెచ్ఓ పద్మావతి ఏఎన్ఎం భారతి,మహిళా పోలీసులు కోమల ఫక్రుణ్, కుమారి నిర్మల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బెళుగుప్ప కేజీబీవీ విద్యాలయంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో మాట్లాడుతున్న మహిళ సిస్ సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.ఆర్ శ్రీదేవి


సమావేశంలో మాట్లాడుతున్న చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున

# ఔషధ మొక్కల సాగుపై అవగాహన సదస్సు



ముట్టాలలో ఔషధ మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న రాజేంద్రప్రసాద్. ముట్టాలలో ఔషధ మొక్కల విత్తనాలు తీసుకుంటున్న రైతులు

**ఆత్మకూరు,నవంబర్ 28:**
ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామం దామోదర్ గౌడ్ తోటలో సి ఎస్ ఐ ఆర్- కేంద్రీయ ఔషధ, సుగంధ మొక్కల సంస్థ ఔషధ మొక్కల సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించింది. సిఐఎంఏపి రాష్ట్ర నోడల్ అధికారి జి కోటేష్ కుమార్ ఆదేశాలతో ఈ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రైతులు ఆహార ధాన్యాలతో పాటు ఔషధ మొక్కల పెంపకం సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నాలుగు చోట్ల మరియు సుగంధ మొక్కల సంస్థ పరిశోధన కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఔషధ మరియు సుగంధ మొక్కలు సాగు చేయడం రైతుకు లాభదాయకమని ఒకసారి పంట వేస్తే నాలుగైదు ఏళ్ళు కోతలు వస్తాయని తెలిపారు. ప్రతిసారి పంట మార్పిడి చేయాల్సిన అవసరం లేదని ఐదేళ్ల కుమార్ పంట మార్పిడి చేస్తే సరిపోతుందన్నారు. ఔషధ మొక్కలు పశువులు తినలేవని తక్కువని నీరు ఉన్న పరిస్థితుల్లో కూడా సాగు చేసుకోవచ్చున్నారు. నీరు నిలిచే పొలాలు పనికిరావన్నారు పంట కోత సమయానికి వారం రోజులు ముందుగా నీటి తడులు తప్పించాలన్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ అధికారి అనంతపురం పరిసర ప్రాంతాలలో నిమ్మగడ్డి, కృష్ణతులసి, జరీనియం, కాశ గడ్డి (పామరోజ ) సాగుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఇవన్నీ బహు వార్షిక పంటలన్నారు. నిమ్మ గడ్డి నుంచి లభ్యమయ్యే సుగంధ తైలంలో సిట్రాల్ అనే రసాయనం ఉంటుందని ఈ తైలాన్ని సబ్బులు సుగంధ పదార్థాలు తయారీలో ఉపయోగిస్తారు అన్నారు. అందులో ఉండే కెమికల్ శాతాన్ని బట్టి ధర ఉంటుందని వీటి పిలకలు నాట్లు వేసి తద్వారా పంట సాగు చేయాలని ఒకటిన్నర ఇంచు భూమి లోపల వారందరం చేసి నాటుకోవాలన్నారు. ప్రతి మొక్క మధ్య 45 సెంటీమీటర్లు దూరం ఉండాలని, ప్రతి వరుసకు మధ్య 60 సెంటీమీటర్లు దూరం ఉండాలని వర్షాకాలంలో నాట్లు వేసుకోవడం మంచిదన్నారు. నాటిన మొదటి సంవత్సరంలో నాలుగు నెలలకోమారు పంట కోత చేయవచ్చునని రెండవ ఏడు నుంచి నాలుగు మార్లు కోతకు వస్తుందన్నారు.

**కాశ గడ్డి ..**
కాశ గడ్డి తైలాన్ని సబ్బులు పొగాకు ఆహార పదార్థాల సువాసన పెంచుటకు దోమలను పారద్రోలే మందులు తయారీలోనూ, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనానికి ఉపయోగిస్తారన్నారు. నర్సరీలో పెంచిన విత్తనం 30 -40 రోజుల్లో నాట్లు వేయడానికి పనికి వస్తాయన్నారు పంట సాగు చేశాక నాలుగు నెలల నుంచి ఆరు నెలల మధ్యలో పంట కూతకు వస్తుందని ప్రతి మూడు నెలలకు మారు ఐదు సంవత్సరాల పాటు పంట కోతలు కోసుకోవచ్చునన్నారు.

**కృష్ణ తులసి ..**
కృష్ణ తులసి ఆకుల నుండి తైలం టూత్ పేస్టులు తీపి పదార్థాలు పన్నీరు ముద్దులగు వాటికి ఉపయోగిస్తారని జలుబు దగ్గు నివారణలో కృష్ణ తులసి అద్భుతంగా పనిచేస్తుందని తెలిపారు. ఎకరాకు 200 గ్రాముల విత్తనం సరిపోతుందని దీనికి పది రెట్లు ఇసుక కలిపి నారు పోసుకొని 45 రోజుల తర్వాత నాటుకోవాలన్నారు నాటిన తర్వాత 90 రోజులకు పూత మీద ఉన్నప్పుడు కొమ్మలను కోసిబట్టిలో తైలం తీయాలని వివరించారు

**జిరేనియం ..**
ఇది పన్నీరు పంట. సౌందర్య సాధనాలలో విరివిగా ఉపయోగిస్తారు. సాలు పద్ధతి లేదా బోదెలలో నాటుకోవచ్చని ప్రతి మొక్కకు మధ్య ఒకటిన్నర అడుగు నుంచి రెండు అడుగుల వరకు ఉండాలని ఎకరాకు 15000 నుంచి 18 వేల మొక్కలు నాటాలన్నారు. ప్రతి కోతకు ఐదు నుంచి ఆరు టన్నులు దిగుబడి వస్తుందని మార్కెట్లో విపరీతమైన ధర లభిస్తుంది అన్నారు.

**సిట్రో నెల్లా (కామాక్షి కసువు )..**
ఇది 2 1/2 అడుగుల నుంచి మూడు అడుగులు ఎత్తు వరకు పెరుగుతుందని దీని తైలం సబ్బులు అగర్బత్తీలు మొదలైన వాటిలో ఉపయోగిస్తారని దీని సాగుకు తేలికపాటి ఎర్ర నేలలు అనుకూలమన్నారు. ఇప్పటికే విశాఖపట్నం విజయనగరం 2000 ఎకరాలలో రైతులు సాగు చేసి మంచి లాభాలు అర్జిస్తున్నారన్నారు.
ఔషధ మొక్కల సాగు తక్కువ పెట్టుబడితో ఐదు సంవత్సరముల పాటు నిరంతరం పంట కోతలు చేపట్టి ఆదాయాన్ని సంపాదించుకోవచ్చునన్నారు. ఈ సమావేశంలో కొంతమంది రైతులు ముందుకు వచ్చి తాము పంట సాగు చేస్తామని దరఖాస్తులు ఇచ్చి విత్తనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, దామోదర్ గౌడ్, ప్రాజెక్టు అసిస్టెంట్లు వెంకటేష్, భరత్, పాపంపల్లి ముట్టాలా గౌరిదిండ్ల గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఔషధ మొక్కల పెంపకంపై రైతుల సందేహాలు తీరుస్తున్న శాస్త్రవేత్త జ్ఞానేశ్వర్, ఔషధ మొక్కల సాగుపై సూచనలు ఇస్తున్న సాంకేతిక నిపుణుడు రంజిత్ కుమార్

## రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు బెళుగుప్ప హైస్కూల్ విద్యార్థి భార్గవ్ రామ్

**బెళుగుప్ప, నవంబర్ 28:**
రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భార్గవ్ రామ్ ఎంపికైనట్లు హెచ్ ఎం వెంకటప్రసాద్ పిడి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూస్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14 బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరవ తరగతి విద్యార్థి భార్గవ్ రామ్ ఎంపికయ్యారని, ఈనెల 29 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈనెల 19వ తేదీ ఆర్డిటి అనంతపురం నందు జరిగిన జిల్లా స్థాయి ఎంపికలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడయ్యారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి భార్గవ్ రామ్ ను ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రుద్రయ్య, పిడి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజే శారు. రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో కూడా విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.



రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన భార్గవ్ రామ్‌ను అభినందిస్తున్న పిడి గోపాల్ రెడ్డి



మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

## రిజర్వేషన్లు ఎవరికి లాభం ప్రత్యేక బహుజన దేశం ఏర్పాటు తప్పదు

### సామాజిక ఉద్యమకారుడు జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా..



3000 సంత్సరాలుగా రిజర్వేషన్లు అనుభవించిందెవరు. మీడియా,సినిమా ఇండస్ట్రీ, పరిశ్రమలు,మైన్స్, భూములు,మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు,వ్యాపారాలు,కోల్ మైన్స్, అయిల్ రిఫైనరీస్, ప్రైవేట్ సెక్టార్,భూములు, గుడుల మీద పెత్తనం, %×% సెక్టార్,ప్రైవేట్ ఎడ్యుకేషన్, కార్పోరేట్ హాస్పిటల్స్, స్పోర్ట్స్ ప్రైవేట్ సెక్టార్లో ప్రమోషన్స్, సినీ ఫీల్డ్,పాలిటిక్స్ లో రిజర్వుడు స్థానాలు తప్ప, ఇవన్నీ ఎవరికి రిజర్వుడు చేయబడ్డాయి. స్విస్ బ్యాంక్ అకౌంట్స్ వివరాలు బయట పెడితే అందులో ఎంతమంది ఎస్టి, ఎస్సి, బిసిలు ఉన్నారు.
స్వాతంత్ర్యానంతరం 78 సంవత్సకాలలో బ్యాంకులను మోసం తీసిన వారిలో ఎస్టి, ఎస్సి, బిసిలు ఎంతమంది ఉన్నారు. బోర్డ్ తిప్పేసిన ఇన్సూరెన్స్ కంపెనీలలో ఎస్టి, ఎస్సి, బిసిలు ఎంతమంది. ప్రభుత్వాలు ఎస్టి, ఎస్సి, బిసిలకు మొండి బకాయిల రూపంలో ఏఏ కులానికి ఎంత మొత్తంలో రుణం మాఫీ చేసింది. గవర్నమెంట్ స్కూల్స్‌లో ఎస్టి, ఎస్సి, బిసిల పిల్లల శాతం ఎంత. అలాగే ప్రైవేట్ స్కూల్స్ లో కూడా ఎవరి శాతం ఎంతో చెప్పాలి. అగ్రవర్ణాలలో కూడా పేదలు ఉన్నారు అంటున్నారు. నిజమే అన్ని కులాలలో పేదలు ఉన్నారు. మరి ఎస్సీ,ఎస్టీ,బీసీలు లాగా రిక్షాలు తొక్కడం, డ్రైనేజీలు శుభ్రం చేయడం, బస్తాలు మోయడం లాంటి పనులు చేయమంటే అగ్రవర్ణాలు మినిమం గవర్నమెంట్ జాబ్ హోల్డర్ అయ్యి ఉండాలని అంటారెందుకు. మాట్లాడితే చాలు దేశం అభివృద్ధి చెందలేదు అంటారు .దేశం డెవలప్ కానిది దేశ సంపదలో 2 శాతం కూడ లేని రిజర్వేషన్స్ వలనా లేక సరిగా ట్యాక్స్ కట్టకపోవడం, లోన్లు తీసుకుని తిరిగి చెల్లించని విజయ్ మాల్య, నీరవ్ మోడి, కొంతమంది అవినీతి పొలిటీషియన్స్, కుల కంపుతో,మతం మత్తులో మునిగిన మోసగాళ్ల వల్లనా. ప్రైవేట్ సెక్టారులో జాబ్స్ పొందుతున్నది ఎవరు. పబ్లిక్ సెక్టార్ లో మొత్తం రిజర్వేషన్లు 49 శాతం. బిసిలు-27 శాతం, ఎస్సిలు-15 శాతం, ఎస్టిలు-7 శాతం. వీరి జనాభా 97 శాతం. మనదేశాన్ని, విదేశీయులయిన మొగలాయిలు,హూణులు, మహమ్మదీయులు,అరబ్బులు, డచ్, పోర్చుగీసు, ఫ్రెంచ్ మరియు బ్రిటిష్ వారికి అప్పచెప్పి,వాళ్ళ దగ్గర బానిసలుగా,పాలేరులుగా ఉండి,గులాం గిరి చేసి, ఇనాములు పుచ్చుకున్నది ఎవరు. 3000 సంవత్సరాలుగా బహుజనుల పట్ల వీరు చూపించిన వివక్ష చెబితే చాట భారతమౌతుంది. ఇక్కడ అవకాశాలు లేక విదేశాలకు పోతున్నది ఎవరు. యుఎస్, యుకె, దుబాయ్, కువైట్లే ఎందుకు వెళుతున్నారు. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ఎందుకు పోలేదు. ఒకవేళ పేదలే విదేశాలకు పోతుంటే ఇక్కడ రిక్షాలు తొక్కుతున్నది, పొలం పనులు,రోడ్లు ఉడ్చే పనులు చేస్తున్నది కూడా పేదోళ్ళే కదా.మరి వీరు కూడా వారిలాగా విదేశాలకు వెళ్లిపోవచ్చుకదా.ఈ ప్రశ్నలకు సమాధానం లేదు.
అందరూ పేదవారే, కానీ అయితే మంచి బట్టలు వేసుకోకూడదని అగ్రవర్ణాల మీద ఎప్పుడైనా దాడి జరిగిందా. పేదవాడివి కాబట్టి పెళ్ళికి తలపాగా పెట్టుకున్నావని, గుర్రమెక్కి ఊరేగావని, ఎవరి మీద దాడులు చేస్తున్నారు. పేదవాడైనా కూడా బాగా చదువుతున్నావని రాళ్ళ దాడి ఎప్పుడైనా ఎదుర్కొన్నారా. పేదవాడు కాబట్టి ఇష్టమైన నాయకుడి పాట రింగ్ టోన్ పెట్టుకున్నాడన్న కారణంతో., ఘోరంగా హత్య గురైన వాడెవడైనా ఉన్నాడా.
పేదవాడివైన కారణంగా కంప్లైంట్ ఇవ్వడానికి వెళితే మీ ఆడవాళ్ళను బట్టలు విప్పి నడిరోడ్డు మీద నిలబెట్టిన సందర్భాలు ఎన్నున్నాయి. పేదవాడైన కారణంగా గుడిలోకి,బడిలోకి అడుగు పెట్టొద్దంటూ నిన్ను ఎవరైనా కొట్టి చంపారా. పేదవాడివి కాబట్టి ఆవులు, గేదెలు, కుక్కలు, పందులు తిరుగుతున్న చెరువులో కూడా నువ్వు మంచినీళ్ళు అంటుకోవడానికి వీల్లేదని నిన్నెప్పుడైనా ఆపారా. పేదవాడివి కాబట్టి వేరే కులంవాడు తాగే గ్లాసు ముట్టుకున్నావని మలం నోట్లో పెట్టి తినమని కొట్టారా. పేదవాడివి కాబట్టి నీ అక్క చెల్లెళ్ళను జోగిని, బసివిని చేసి ఊరంతా అనుభవించిన సందర్భం ఏదైనా ఉందా. పేదవాడివి కాబట్టి మంత్రాలు చేస్తున్నావు అనే నెపంతో ఊరంతా కలిసి చెట్టుకు కట్టేసి, కొట్టి చంపి సజీవ దహనాలు ఎక్కడ చేశారో చూపించండి. పేదవాడివి కాబట్టి చేతబడి చేస్తున్నారంటూ ఊరంతా కలిసితో నీ అక్క చెల్లెళ్ళను నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారాలు చేసి చంపారా.
పేదవాడివైన కారణంగా అగ్రకుల ఊరి పెద్ద కనిపిస్తే లేచి కూర్చోలేదనే కారణంతో వికలాంగురాలని కూడా చూడకుండా,నీ ఇంటి ఆడవాళ్ళను నగ్నంగా ఊరేగించిన సందర్భం చూపించు. పేదవాడివి కాబట్టి ప్రేమించినందుకు మీ అమ్మతో అందరి ముందూ నిన్ను కాపురం చేయమని ఏ గ్రామ సభైనా తీర్పు ఇచ్చిందా.
పేదవాడివి కాబట్టి అమ్మాయిని ప్రేమిస్తే మీ ఇంట్లో ఆడవాళ్ళను సామూహిక అత్యాచారం చేయాలని ఏ గ్రామ పంచాయితీలు తీర్పులిచ్చాయి. పేదవాడైన కారణంగా నీ హక్కుల కోసం రోడ్డెక్కితే కుక్కల్ని కాల్చినట్లు పోలీసులు పేల్చిన తూటాలకు నీ అన్న దమ్ములు ఎంత మంది బలయ్యారు. ఇప్పుడు చెప్పండి ఎవరు పేదవారు.
ఒక ఖైర్లాంజీ, ఒకచుండూరు, ఒక కారంచేడు, ఒక నీరుకొండ, ఒక ప్యాపిలి, ఒక కిలవెన్మని, ఒక వేంపెంట, ఒక దాద్రి, ఒకనోయిడాఘర్లలో కాటేసిన కుల రక్కసి రక్త దాహానికి ఎక్కడైనా బలైపోయారా. అంగన్వాడీల్లో,పాఠశాలల్లో అన్నం వండితే తినం అని బహిష్కరించిన సందర్భాలున్నాయా. వీధి బడుల నుండి విశ్వవిద్యాలయాల వరకు,మరుగు దొడ్ల నుండి సుప్రీం కోర్ట్,పార్లమెంటు దాకా బహుజనుల మీద రోజూ జరుగుతున్న దాడులు బహుజనుల మూగ రోదనలకు సాక్ష్యాలే.
కాబట్టి నాగరికతకి, విద్యకి బహుజనులను 3000 సంవత్సరాలు దూరం చేసినదానికి,మానవ సమాజం లోకి వచ్చి కుదురుకోవటానికి ఒక అవకాశం ఇచ్చారే కానీ ఎవడి సొమ్ము అప్పనంగా దోచిపెట్టలేదు. బహుజనులు అడుగుతున్నది రిజర్వేషన్లు కాదు,"కమ్యూనల్ అవార్డ్".కానీ అది దక్కకుండా కుట్ర చేసారు.దానికి కంటితుడుపు చర్యలే ఈ రిజర్వేషన్లు. కమ్యునల్ అవార్డ్ అంటే "పూనా ఒడంబడిక"ఆ పూనా ఒప్పందం చదివితే కమ్యూనల్ అవార్డు ఏమిటో తెలుస్తుంది. రిజర్వేషన్లను గురించి మాట్లాడి వారు జాగ్రత్తగా మాట్లాడాలి, లేకుంటే పై ప్రశ్నలన్నీ అడగాల్సి వస్తుంది. రిజర్వేషన్లు వద్దనుకుంటే అధికారం మీ చేతిలోనే ఉంది కాబట్టి మీరు ప్రత్యేక దేశాన్ని ఏర్పాటు చేసుకోండి.మా బతుకులేవో మేం బతుకుతాం. అప్పుడైనా ప్రత్యేక బహుజన రాజ్యం ఏర్పడుతుంది.

– కె.వి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, "వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక" అనంతపురం.

## జ్యోతిరావు పూలే వర్ధంతి

**పెద్దపప్పూరు, నవంబర్ 28:**
పెద్దపప్పూరు మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టీ ఆదినారాయణ మాదిగ , తాడిపత్రి నియోజకవర్గం ఇన్చార్జి చింతా పురుషోత్తం, మండల సిపిఐ కార్యదర్శి హాజరై మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి వాటర్ ట్యాంక్ శ్రీనివాసులు, ఆటో యూనియన్ నాయకులు నారాయణస్వామి,ఏ నాయి బ్రాహ్మణ సంఘం ఏరినగప్ప, రిటైర్డ్ పోస్టుమ్యాన్ ఆంజనేయులు, వాల్మీకి సంఘం నేత చంద్రశేఖర్, గబ్బునూనె ఆదినారాయణ, మల్లుగళ్ళ చిదంబరి, మక్కేవాలి లింగం, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



పూలేకి నివాళులర్పిస్తున్న నాయకులు

## కుటుంబ, వ్యక్తిగత గొడవలను పరిటాల సునీతకు ఆపాదిస్తారా..

**రామగిరి, నవంబర్ 28:**
రాప్తాడు నియోజకవర్గంలో ఏ ఇంట్లో గొడవ జరిగినా.. ఎవరు వ్యక్తిగతంగా గొడవ పడ్డా దానిని పరిటాల సునీతకు ఆపాదిస్తున్నారని రామగిరి మండల టీడీపీ నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కరపత్రిక (సాక్షి) లో వచ్చిన కథనం మీద వారు తీవ్రంగా స్పందించారు. మంగాపురంలో అంగన్వాడీ హెల్పర్ ఇంద్రజపై దాడి చేశారని, ఆమెను రాజీనామా చేయాలని టీడీపీ నాయకులు ఒత్తిడి చేస్తున్నారంటూ చేసిన ఆరోపణల మీద వారు ఘాటుగా స్పందించారు. గ్రామంలో గొల్ల ఇంద్రజ, గొల్ల శ్రీనివాసులు కుమారుడు గొల్ల విష్ణు కుటుంబానికి మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయన్నారు. ఈనేపథ్యంలో ఇటీవల రెండు కుటుంబాల వారు గొడవలు పడ్డారన్నారు. అయితే ఇదంతా టీడీపీ నాయకులు అంగన్వాడీ హెల్పర్ పోస్టు కోసం చేశారని.. సాక్షిలో కథనం వండి వార్చారన్నారు. పైగా దీనిని మహిళపై జరిగిన దాడిగా ఎలా చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి దానిని ఎమ్మెల్యే సునీత, ఆమె కుమారుడు శ్రీరామ్ కు అంటగడుతూ దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### రైతన్న మీకోసం కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కంచిరాముడు..

**బెళుగుప్ప, నవంబర్ 28:**
రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బెళుగుప్ప మాజీ ఎంపీటీసీ కంచిరాముడు పేర్కొన్నారు. శుక్రవారం బెళుగుప్ప ఎస్సీ కాలనీలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలో నిర్వహిస్తున్న రైతన్న మీకోసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ కంచరాముడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నాడన్నారు. అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ ద్వారా సంవత్సరానికి 20వేల రూపాయలను అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో హంద్రీనీవా ద్వారా బెళుగుప్ప, శీర్పి చెరువులకు నీరు అంధించారన్నారు. వాటితోపాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. రైతులకు పెట్టుబడి తగ్గించుకుని దిగుబడి ఆదాయం పెంచుకునే విధంగా ప్రభుత్వం రైతులకు సలహాలు సూచనలు వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులు అందిస్తున్నారన్నారు. రైతులకు అవసరమైన డ్రిప్ ను 90 శాతం సబ్సిడీతో అందిస్తుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతన్న మీకోసం కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బెళుగుప్పలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ కంచిరాముడు



బెళుగుప్పలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ కంచిరాముడు

# ప్రజా గ్రీవెన్స్ అర్జీలకు తక్షణం పరిష్కారం చూపండి

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశం..

**పుట్టపర్తి, నవంబర్ 28:**
నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు.పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గ సమస్యలపై ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో తమ బాధ్యతలు నిర్వర్తించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఒక గ్రీవెన్స్ లో ఇచ్చిన అర్జీలు మళ్ళీ అవే అర్జీలు రిపీట్ కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కువగా గ్రీవెన్స్ లో రెవిన్యూ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని వీటికి తక్షణం శాశ్వత పరిష్కారం చూపాలని రెవిన్యూ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ గ్రీవెన్స్ కు ఎక్కువగా రెవిన్యూ పరంగా ఆస్తి వివాదాలు , డ్రైనేజ్ సక్రమంగా లేదని ,కొత్త సీసీ రోడ్లు కావాలని నూతన పెన్షన్లు ,పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి పలువురు లబ్ధిదారులు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభుత్వ అధికారులు కొత్త చెరువు ,బుక్క పట్నం, పుట్టపర్తి మండలాల తహశీల్దార్లు , ఎంపిడిఓలు ,ఆర్ డబ్ల్యు ఎస్ ,పంచాయతీరాజ్ , వ్యవసాయ అధికారులు ,ఉద్యానవన ,విద్యుత్తు ,డీపీఓ, డ్వామా , డిఆర్ డీఏ వెలుగు, హౌసింగ్ అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,అర్జిదారులు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థికి అభినందనలు



విద్యార్థి నవనీత్ కుమార్, టీచర్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

### ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ..

**ఎమ్మిగనూరు, నవంబర్ 28:**
భారత రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా మాక్ అసెంబ్లీలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా వ్యవహరించిన ఎమ్మిగనూరు మండల పరిధి దైవందిన్న గ్రామంలో 9వ తరగతి విద్యారి నవనీత్ కుమార్‌ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అభినందించారు. ఎమ్మెల్యేగా వ్యవహరించిన ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామానికి చెందిన నవనీత్ కుమార్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి ప్రశంసించారు. భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.



మాట్లాడుతున్న విద్యారి నవనీత్ కుమార్


పదవీ విరమణ పొందిన శ్రీనివాసులను సన్మానించిన ఎంటిఎస్ ఉపాధ్యాయులు

## ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం

**అగళి, నవంబర్ 28 :**
మండలంలోని హెచ్ డి హళ్లి తాండ గ్రామంలో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీవిరమణ పొందిన ఎం టీఎస్ ఉపాధ్యాయుడు శ్రీనివాసులును అగళి మండలం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఆయన అందించిన సేవలు అమోఘమని ప్రశంశించారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు, అగళి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబుళపతి,నరసంబుది ప్రధానోపాధ్యాయులు ఆజాద్,అగళి ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు షబ్బీర్, మండలవ్యాప్తంగా ఉన్న ఎం టీ ఎస్ ఉపాధ్యాయులు,ఎం ఆర్ సీ సిబ్బంది పాల్గొన్నారు.


పదవీ విరమణ పొందిన శ్రీనివాసులను సన్మానించిన ఎంటిఎస్ ఉపాధ్యాయులు

## మండల నాయకులకు సన్మానం
### కరిదాసర హళ్లి కాంతరాజు...

**అమరాపురం, నవంబర్ 28:**
తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అనుబంధ కమిటీలో తెలుగు యువత ఉపాధ్యక్షులుగా నియమించినందుకుగాను బసవన్నపల్లి పంచాయితీ కారదశనహట్టి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కాంతరాజు కృతజ్ఞతలు తెలిపారు. అమరాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని, నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, తాలూకా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చెన్నప్ప, నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు మహాలింగప్ప, జయన్న, తనఅడుగు చిట్టనడు కు నాగరాజు, హలకూరు మహేష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.


నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

## ప్రజాదర్బార్ గ్రీవెన్స్‌కు విశేష స్పందన

**కదిరి, నవంబర్ 28 :**
కదిరి పట్టణం మున్సిపల్ వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో మున్సిపల్ 4,5,6,7,8,31 వార్డులకు సంబంధించిన ప్రజాదర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని సమస్యలపై వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారు వచ్చిన సమస్య గురించి అడిగి తెలుసుకుంటూ వారి అర్జీలు స్వీకరిస్తూ గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలను అక్కడికి అక్కడే పరిష్కరించాలని ఆయా సంబంధిత అధికారులను ఆదేశిస్తూ,ప్రజలతో మమకమై ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న కదిరి శాసనసభ్యులు గౌ శ్రీ కందికుంట వెంకటప్రసాద్ గారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ రెడ్డి గారు, తహసిల్దార్ మురళి కృష్ణ గారు,పట్టణ అధ్యకుడు డైమండ్ ఇర్ఫాన్, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కమిషన్ డైరెక్టర్ పర్వీన్ బాను, మున్సిపల్ చైర్మన్ దిల్షాద్ ఉన్నీసా, వైస్ ఛైర్మన్లు రాజశేఖర్ ఆచారి ,షేగు బాబయ్య,వార్డు కౌన్సిలర్లు, స్థానిక వార్డుల కౌన్సిలర్లు,వార్డు ఇంచార్జీలు, క్లస్టర్,యూనిట్,బూత్ యూనిట్ ఇంచార్జీలు,టీడీపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు


సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు కె. భూతన్న

## ఘనంగా పూలే 15 వ వర్ధంతి వేడుకలు

**రోళ్ల, నవంబర్ 28 :**
మడకశిర మండలం టిడిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న మాట్లాడుతూ అస్పృశ్యతను, అంటరానితనాన్ని ఎండగట్టిన గొప్ప సంఘసంస్కర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన దీనజన బాంధవుడు, మహిళా విద్యాభివృద్ధికి బాటలు వేసిన విద్యావేత్త, సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మ జ్యోతిబాపూలే తాను రచించిన" గులాం గిరి" పుస్తకమునందు తన కలాన్ని ఖడ్గంగా చేసుకుని సమాజంలోని సాంఘిక దురాచారాలను, మూఢనమ్మకాలను కూకటి వేళ్లతో సహా పెకలించిన తొలి తరం సాంఘిక విప్లవకారుడిగా ప్రజలచే మహాత్ముడిగా నిరాజనాల అందుకున్న యుగపురుషుడు జ్యోతిబాపూలే కనుక వారి ఆశయాలను అనుగుణంగా సమ సమాజ స్థాపన కోసం మనమందరం నడుం బిగిద్దాం అంటూ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్,సి.పి. రవీంద్ర, గవ్వల రామకృష్ణ, కరణం రఘునాథరావు, సరిత, చైతన్య, ముబీనా విద్యార్థులు పాల్గొన్నారు.


పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉపాధ్యాయులు

# మడకశిర రెవెన్యూ డివిజన్ మంజూరు

### ఎన్టీఆర్ విగ్రహం, సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం.. అగళి టిడిపి నాయకుల సంబరాలు.. మిఠాయిలు పంపిణీ..

**అగళి, నవంబర్ 28 :**
మడకశిర రెవెన్యూ డివిజన్ మంజూరు చేయడం సంతోషకరం అని అగళి మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి నాయకులు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి సంబరాలు చేసుకుంటూ స్వీట్లు పంచిపెట్టారు. నాయకులు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గానికి పెనుకొండ రెవిన్యూ డివిజన్ దూరంగా ఉండడంతో వివిధ రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి రెవిన్యూ డివిజన్ పెనుకొండ కు వెళ్లాడానికి రైతులు చాలా ఇబ్బందులు పడేవారు. రైతులయొక్క సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారాలోకేష్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు.ఈవిషయంపై సానుకూలంగా స్పందించి మడకశిరకు రెవిన్యూ డివిజన్ ను ప్రకటించారని తెలిపారు. మడకశిర నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల కల సహకారం చేస్తూ రెవిన్యూ డివిజన్ ను మంజూరు చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్,మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి,లకు అగళి మండల తెలుగుదేశం పార్టీ తరపున ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,మండల కన్వీనర్ తిప్పేస్వామి,సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి,ఎంపీపీ రేణుక కామరాజ్,వైస్ ఎంపీపీ గాయత్రి హేమంతరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం ఆర్ శివరాములు,మాజీ ఎంపీపీ మల్లేష్, ఆర్ జి పల్లి ఎంపీటీసీ చంద్రప్ప, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కోడిపల్లి రమేష్, భోయ జయరామప్ప,మాజీ సర్పంచులు రవికుమార్, నందరాజనపల్లి నింగన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు, అగళి పంచాయతీ వార్డు మెంబర్ నాగరాజు, సీనియర్ నాయకులు బొమ్మసానపల్లి లింగరాజు,మధూడి సోమన్న,రమేష్, ఏటి గోవిందప్ప, నియోజకవర్గ కల్చరల్ సెల్ అధ్యక్షుడు గాయత్రి కాలనీ రాజన్న, మండల తెలుగు యువత అధ్యక్షుడు గోవిందరాజు,మండల రైతు సంఘం అధ్యక్షుడు హళ్ళికెర రామన్న,అనుబంధ సంఘాల నాయకులు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రవికుమార్, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, యువ నాయకులు మంజునాథ్,మంజుచరణ్, భూతరాజు, రాజు, బసవరాజు,మారుతి, కార్యకర్తలు పాల్గొన్నారు.


చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు


క్షీరాభిషేకంలో పాల్గొన్న మండల నాయకులు కార్యకర్తలు

# ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల మొబైల్ నెంబర్ యూడిఐఎస్ఇలో నమోదు చేయాలి

### ఎం ఇ ఓ శ్రీధర్..

**రోళ్ల, నవంబర్ 28 :**
ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల మొబైల్ నెంబర్ మాత్రమే యూడిఐఎస్ ఆన్లైన్ లో తప్పకుండా నమోదు చేయాలని నమోదు చేయాలని ఎంఇఓ శ్రీధర్ సూచించారు. వేరే వారి మొబైల్ నెంబర్ ఆన్లైన్‌లో ఉండకూడదు లీప్ యాప్ ను తల్లిదండ్రుల మొబైల్ లో ఇన్స్టాల్ చేసి వారి పిల్లలు మార్క్స్ ,తదితర సమాచారం వారే చూసుకొనే విధానంగా తయారు చేయాలన్నారు. పాఠశాల లో పిల్లల రోల్ కు తగినట్లు సెక్షన్ ఖచ్చితంగా చేసి ఉండాలి లేకపోతే చర్యలు తప్పవు.ప్రాథమిక స్థాయి విద్యార్థులకు రాయడం, చదవడం ఖచ్చితంగా వచ్చి ఉండాలన్నారు.ప్రాథమిక పాఠశాలకు త్వరలో 100 రోజుల ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రామ్‌లు ఉంటాయని తెలిపారు. మెగా పీటీమ్ రోజు పాఠశాల లోని లైబ్రరీ బుక్స్,స్పోర్ట్స్ కిట్, కంప్యూటర్స్,సైన్స్ ల్యాబ్ మెటీరియల్, ఇన్స్పైర్ ప్రాజెక్ట్స్, ఎఫ్ ఎల్ ఎన్ మెటీరియల్, మాథ్స్ కిట్ మొదలగు వాటిని ప్రదర్శన లో పెట్టాలి.వాటికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్ ఉండాలన్నారు. మెగా పీటీమ్ రోజు ప్రతి విద్యార్థి కి హోలిస్టిక్ కార్డు తప్పకుండా ఇవ్వాలని, హోలిస్టిక్ కార్డు ఇవ్వలేదు రాలేదని అనకూడదన్నారు. మెగా పీటీమ్ నాటికి పదో తరగతి సిలబస్ కచ్చితంగా పూర్తి చేసి ఉండాలిలన్నారు. వారానికి రెండు పీరియడ్స్ లైబ్రరీబుక్స్ ఖచ్చితంగా చదివించాలన్నారు. విలువవిద్య పుస్తకం చదివించాలి డిసెంబర్ 6 నుంచి 10 వ తరగతి వారి కి అందరూ కచ్చితంగా 100 రోజుల యాక్షన్ ప్లాను అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి యొక్క పై సూచనలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదే విధంగా పై విషయాలు దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకొని మెగా పీటీమ్ పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక ప్రకారం నిర్వహించ వలసిన కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని సూచిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎంఈవో పాల్గొన్నారు.


ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్

# మద్దనకుంటలో రైతన్న మీకోసం కార్యక్రమం

### ఇంటింటా కరపత్రాలు పంపిణీ.. ఎంపీడీవో రామారావు.. మండల కన్వీనర్ కృష్ణమూర్తి.. మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు..

**అమరాపురం, నవంబర్ 28:**
మండల పరిధిలో మద్దనకుంట, ఉదుగురు గ్రామ సచివాలయం రైతు సేవా కేంద్ర పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఎంపీడీవో రామారావు, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ మద్దనకుంట గ్రామంలోని రైతుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసినటువంటి వ్యవసాయంలో 5 సూత్రాలను తెలియజేసి అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశం తెలియజేసి రాబోయే ఖరీఫ్, రబీ పంట కాలాలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈరన్న, యోగానంద్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్, మాజీ సర్పంచ్ ప్రకాష్ , మాజీ డీలర్ శ్రీనివాసులు ,నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, నాయకులు, రఘు యాదవ్, ఈర లింగప్ప,రైతు సేవా కేంద్రాల అధికారులు వెటర్నరీ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.


మదన కుంట గ్రామంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం


ప్రభుత్వ పథకాలను వివరిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మండల కన్వీనర్ కృష్ణమూర్తి వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్. హుదుగుర్‌లో రైతు మీకోసం రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం


ఎస్ఐ వీరేష్ ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

## ఎస్ వీరేష్ ను సన్మానించిన టిడిపి నాయకులు

**రోళ్ల, నవంబర్ 28 :**
ఎస్ఐ వీరేష్‌ను శుక్రవారం టిడిపి నాయకులు కలిసి సన్మానించారు. మండల ఎస్ ఐగా వీరేష్ ఇటీవల బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రే గౌడ్, నాయకులు రామక్రిష్ణ, రామచంద్రప్ప మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువా తో ఘనంగా సన్మానించారు.


కోసిగి ఎస్సై రమేష్ రెడ్డి

## మెరుస్తున్న ఒక లైట్ ఉన్న వాహనాల్లో ప్రయాణించవద్దు
### కోసిగి ఎస్సై రమేష్ రెడ్డి ..


**కోసిగి, నవంబర్ 28 :**
ఒకే ఒక్క మెరుస్తున్న లైట్ ఉన్న వాహనాల్లో ఎప్పుడూ ప్రయాణించ వద్దని కోసిగి ఎస్సై రమేష్ రెడ్డి అన్నారు.శుక్రవారంనాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ . ఇది చిన్న విషయం అనిపించినప్పటికీ, రోడ్డు భద్రత పరంగా ఇది చాలా ప్రమాదకరమని అన్నారు. సాధారణంగా వాహనాల్లో రెండు హెడ్‌లైట్లు ఉండడం వల్ల వాహనం ఏ దిశలో వస్తోందనే విషయం ఇతర డ్రైవర్లు సులభంగా గుర్తించగలరన్నారు. అయితే ఒక లైట్ పనిచేయకపోతే, వాహనం స్పష్టంగా కనిపించకపోవడమే కాకుండా, ఎదురుగా వస్తున్న వాహనం బైక్ అని, కార్ అని, ఎంత దూరంలో ఉందని అంచనా వేయడం కూడా చాలా కష్టమవుతుందన్నారు.. ఇదే ప్రధాన ప్రమాదానికి కారణమవుతుందన్నారు.ఇలాంటి పరిస్థితులు ముఖ్యంగా రాత్రి సమయంలో, భారీ వర్షం పడుతున్నప్పుడు, పొగమంచు ఉన్నప్పుడో లేదా హైవేలపై వేగంగా ప్రయాణిస్తున్నప్పుడు మరింత ప్రమాదకరంగా మారతాయని. ఒకే లైట్ ఉన్న వాహనం ఎదురుగా వస్తే, ఇతర డ్రైవర్లు దాని దిశ, వేగం సరిగ్గా అర్థం చేసుకోకపోవచ్చు.నని అన్నారు దీంతో తప్పుడు అంచనాలు, అజాగ్రత్త మలుపులు, ఢీకొనుట వంటి తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ.గా ఉంటుందన్నారు
ఒక లైట్ పని చేయకపోవడం వాహనంలో ఎలక్ట్రిక్ సిస్టంలో లోపం ఉండొచ్చని సూచించవచ్చునని అన్నారు ఇది ఇతర భాగాలకు కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని. అందువల్ల, మీరు ప్రయాణించే వాహనంలో రెండు హెడ్‌లైట్లు, బ్రేక్ లైట్లు, ఇండికేటర్లు సరిగా పనిచేస్తున్నాయా అని తప్పనిసరిగా తనిఖీ చేయండని సూచించారు.
మీరు ప్రయాణించే వాహనం సరిగా కనిపించకపోతే, అది మీ ప్రాణాలకు మాత్రమే కాదు, రోడ్డుపై ఉన్న ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరమేనని. కాబట్టి ఎప్పుడూ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వండి. పూర్తిగా పనిచేసే లైట్లు మరియు భద్రతా ప్రమాణాలు పాటించే వాహనాల్లోనే ప్రయాణించండని అన్నారు. మీ జాగ్రత్తలే మీకు మరియు మీతో ప్రయాణిస్తున్న వారికి రక్షణ కవచమని రమేష్ రెడ్డి అన్నారు

## జవహర్ నవోదయలో యూత్ గ్రామ సభ

**ఎమ్మిగనూరు, నవంబర్ 28:**
బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో మోడల్ యూత్ గ్రామ సభ నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలల్లో మాక్ గ్రామ సభ నిర్వహించారు. ఇందులో 11, 9వ, 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ పాఠశాల విద్య, అక్షరాస్యత శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో అక్టోబర్ 30న ప్రారంభించిన కీలక కార్యక్రమం మోడల్ యూత్ గ్రామసభ . భారతదేశ పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది అయిన నిజమైన గ్రామసభ ప్రక్రియను అనుకరించడం ద్వారా విద్యార్థులకు అట్టడుగు ప్రజాస్వామ్యంలో ఆచరణాత్మక అనుభవాన్ని అందించడానికి ఇది రూపొందించబడింది. పంచాయతీ రాజ్ సంస్థలు, స్థానిక పాలన నిర్మాణం, నిర్ణయం తీసుకోవడం, ఏకాభిప్రాయం-నిర్మాణం, ప్రజా వ్యవహారాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య నిర్ణయం తీసుకోవడాన్ని అనుభవించడానికి ఇది నాయకత్వం, భాగస్వామ్యం, కమ్యూనికేషన్ మరియు విమర్శనాత్మక ఆలోచన విలువలను ప్రోత్సహిస్తుంది. భారతదేశ ప్రజాస్వామ్య ఆదర్శాలకు అనుగుణంగా వీలు కల్పిస్తుదని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ.పద్మావతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీజీటీ హిస్టరీ ఎ.కె. బసవరాజ్, సోషల్ సైన్స్ టీచర్ లోకనాదు, కె. వెంకటేశ్వర్లు (తెలుగు), జగన్నాథ్, వెంకటయ్య , వెంకటేష్ ,కరీమ్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



యూత్ గ్రామ సభ నిర్వహించిన దృశ్యం

# స్పిరిట్ షూట్‌లో ప్రభాస్ బిజీబిజీ



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్' షూటింగ్ మొదలైంది.స్పిరిట్' కోసం రంగంలోకి దిగారు కథానాయకుడు ప్రభాస్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ముస్తాబవుతున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఇటీవలే లాంఛనంగా మొదలైన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకుంది. దీనికోసం ప్రభాస్ గురువారం సెట్‌లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం ఆయనపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో ఈ షూట్ నిర్విరామంగా కొనసాగనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా భారీ హంగులతో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. ప్రభాస్ ఇందులో శక్తిమంతమైన ఐపీఎస్ అధికారిగా సరికొత్త లుక్‌తో కనువిందు చేయనున్నారు. దీనికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. హీరో ప్రభాస్ శుక్రవారం నుంచి నేరుగా 'స్పిరిట్' సెట్స్‌లో జాయిన్ అయ్యారు. ప్రభాస్ తన షెడ్యూల్‌లో భాగంగా డిసెంబర్ నెలాఖరు వరకు హైదరాబాద్‌లో తన పాత్రకు సంబంధించిన సన్నివేశాలను పూర్తి చేయనున్నారు. ఈ షెడ్యూల్ పూర్తయిన తర్వాత, చిత్ర బృందం న్యూ ఇయర్ విరామం తీసుకోనుంది. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే 'స్పిరిట్' చిత్ర యూనిట్ అంతా విదేశాలకు పయనం కానుంది. సినిమా రెండో షెడ్యూల్ వచ్చే ఏడాది ప్రారంభంలో మెక్సికోలో మొదలుకానుంది. మెక్సికోలో చిత్రీకరించే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా తనదైన మార్కుతో ఈ చిత్రాన్ని ఎలా రూపొందిస్తారనే దానిపై ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.

# భారీ అంచనాల మధ్య 5న వస్తోన్న దురంధర్




బాహుబలి, పుష్ప2 లాంటి భారీ సినిమాల దెబ్బకి బాలీవుడ్ కూడా పూర్తిగా మారిపోయింది. ఇప్పటి దాకా లవ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్స్ తో ఆకట్టుకున్న రణవీర్ సింగ్ కూడా ఇప్పుడు భారీ యాక్షన్ వైపు టర్న్ తీసుకుని,'ధురంధర్'అనే మాస్ యాక్షన్ థ్రిల్లర్ తో వస్తున్నాడు. రణ్‌వీర్ సింగ్, సారా అర్జున్ కాంబినేషన్ లో డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వస్తోంది దురంధర్. ట్రూ ఇన్సిడెంట్స్ ఆధారంగా రూపొందించబడిన ఈ సినిమాను 'ఉరి' దర్శకుడు ఆదిత్య ధర్ 250 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కించాడు. ఇప్పటి కే రిలీజ్ అయిన ట్రయిలర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది. బి-టౌన్‌లో ఇప్పుడు పెద్ద చర్చ నడుస్తోంది. ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ బయోపిక్ అని రూమర్స్ రావడంతో దర్శకుడు క్లారిటీ ఇస్తూ 'మోహిత్ శర్మ త్యాగం గొప్పది కానీ దానికి దురంధర్‌కి సంబంధం లేదు. టైమ్ వచ్చాక ఆయన బయోపిక్‌ను గొప్పగా చేస్తాం అని అన్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమా 3 గంటల 32 నిమిషాల రన్‌టైమ్ తో వస్తోంది. దాంతో దురంధర్ కూడా ఇండియా లాంగెస్ట్ రన్‌టైమ్ మూవీస్ లిస్ట్‌లోకి ఎంటర్ అవుతుంది. పాన్ ఇండియా వేవ్‌లో భాగంగా ఆర్ఆర్ఆర్, పుష్ప 2, కల్కి, బాహుబలి ఎపిక్ లాంటి సినిమాలు లాంగ్ రన్‌టైమ్ తోనే రిలీజ్ అయ్యాయి. పాన్ వరల్డ్ హైప్ తో వచ్చి ఘన విజయం సాధించాయి కూడా. ఈ నేపథ్యంలో బాలీవుడ్ కూడా ఆ రూట్లో అడుగు వేస్తోందా అనే చర్చ బలంగా వినిపిస్తుంది.

# మీ అభిమానాలే నను నిలబెట్టాయ్

టాలీవుడ్‌లో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో నవీన్ పోలిశెట్టి మళ్లీ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమయ్యాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో కెరీర్‌కు బ్రేక్ రాగా, ఆ తర్వాత వచ్చిన 'జాతిరత్నాలు'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఇటీవల అనుష్కతో చేసిన 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' కూడా మంచి విజయం సాధించడంతో ఆయన స్టార్ ఇమేజ్ మరింత పెరిగింది. ఇప్పుడీ క్రమంలో తన నాలుగో సినిమాగా 'అనగనగా ఒక రాజు'ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధమవుతున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించిన కొద్ది రోజులకే జరిగిన ప్రమాదం నవీన్ కెరీర్‌కు పెద్ద బ్రేక్ ఇచ్చింది. చేతికి, వెన్నెముకకు తీవ్ర గాయాలవడంతో దాదాపు ఏడాది పాటు షూటింగ్‌కు దూరమయ్యాడు. దీర్ఘ విరామం తరువాత ఈ సినిమాను పూర్తిచేసిన నవీన్ ఇప్పుడు సంక్రాంతి 2026 కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ 'అనగనగా ఒక రాజు' ఫస్ట్ సాంగ్‌ను విడుదల చేశారు. నాది సైలెంట్ బ్యాచ్ కాదు.. అల్లరి చేసే బ్యాచ్. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అది మీ అందరి సపోర్ట్ వల్లే. ఏజెంట్ ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి సినిమాలను మీరు ఎంత ప్రేమించారో తెలుసు. ఈ సినిమాను కూడా అదే ప్రేమతో ఆదరిస్తారని నమ్మకం ఉందన్నాడు. ఈ సినిమాలో పాట పాడాను, డ్యాన్స్ చేశాను? ఈ సారి పండగకి మీ ముందుకు రానున్నాను' అని అన్నారు. నవీన్ భావోద్వేగ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు 'అనగనగా ఒక రాజు'పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రమాదాన్ని జయించి, ప్రేక్షకుల ముందుకు వస్తున్న నవీన్ ప్రయాణం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.



# రివాల్వర్ రీటాగా వచ్చిన కీర్తి



ఓ వైపు కథానాయికగా కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే.. మరోవైపు నాయికా ప్రాధాన్య చిత్రాలతోనూ జోరు చూపించే ప్రయత్నం చేస్తోంది కీర్తి సురేశ్. ఇప్పుడామె నుంచి వచ్చిన యాక్షన్ సినిమా 'రివాల్వర్ రీటా'.

పాండిచ్చేరిని అడ్డాగా చేసుకుని ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టిస్తాడు డాన్ డ్రాకులా పాండ్యన్ (సూపర్ సుబ్బరాయన్). అతన్ని ఎలాగైనా హత్య చేసి తన సోదరుడి చావుకు ప్రతీకారం తీర్చుకోవాలని నర్సింహారెడ్డి (అజయ్ ఘోష్) ఓ ముఠాతో రూ.5 కోట్లకి ఒప్పందం కుదుర్చుకుంటాడు. దీనిలో భాగంగా పాండ్యన్‌ను హనీట్రాప్ చేసి చంపేందుకు ప్రణాళిక రచించగా.. అతను డ్రగ్స్ మత్తులో ఓ ఇంటికి వెళ్లబోయి పొరపాటున పక్క వీధిలో ఉన్న రీటా (కీర్తి సురేశ్) ఇంటికి వెళ్తాడు. అక్కడ అనుకోకుండా జరిగిన గొడవలో రీటా తల్లి (రాధికా శరత్ కుమార్) కొట్టిన దెబ్బకు పాండ్యన్ అక్కడిక్కడే ప్రాణాలు విడుస్తాడు. మరి ఆ తర్వాత ఏమైంది? డ్రాకులా పాండ్యన్ హత్య వల్ల రీటా కుటుంబం ఎలాంటి చిక్కుల్లో పడింది? పాండ్యన్‌ను హత్య చేసి రూ.5కోట్లు కొట్టేయాలనుకున్న మార్టిన్ ముఠా వల్ల రీటాకి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? తన తండ్రి జాడ వెతుక్కుంటూ వేట మొదలు పెట్టిన బాబీ పాండ్యన్ (సునీల్)కి రీటా కుటుంబం చేసిన పని గురించి తెలిసిందా? లేదా? అన్నది చిత్ర కథ. ఇది పగ, ప్రతీకారాలతో ముడిపడి ఉన్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్. కర్మ ఎవరినీ విడిచి పెట్టదు.. దాని ఫలితాన్ని అనుభవించక తప్పదనే కోణంలో సాగుతుంది. కథానాయిక కుటుంబంలో జరిగిన ఓ అన్యాయానికి కాలం కర్మ రూపంలో ఎలా బదులు తీర్చుకునే అవకాశమిచ్చిందన్నది ఆసక్తికరంగా ఉంటుంది. లైన్‌గా చూసినప్పుడు ఈ కథ ఆసక్తిరేకెత్తించేలాగే ఉన్నా.. దాన్ని తెరపై ఆవిష్కరించిన విధానం ఏమాత్రం మెప్పించదు. ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌లో ఇటు నవ్వులు.. అటు థ్రిల్ ఏదీ సరిగ్గా పండలేదు. కథా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ సినిమాను మొదలు పెట్టిన దర్శకుడు.. డ్రాకులా పాండ్యన్ ప్రాణాలు కోల్పోవడంతో కీలక మలుపు తిప్పాడు. ఇక అక్కడి నుంచి ఇంట్లో శవాన్ని మాయం చేసేందుకు ఇటు రీటా కుటుంబం పడే పాట్లు.. అటు ఆ శవాన్ని దక్కించుకునేందుకు మార్టిన్ గ్యాంగ్ చేసే ప్రయత్నాలతో కథ ముందుకు సాగుతుంది.రీటా పాత్రలో కీర్తి సురేశ్ తెరపై అందంగా కనిపించింది. నటిగా ఇది ఆమెకు సవాల్ విసిరే పాత్రేమీ కాదు. సినిమా మొత్తం దాదాపు ఒకే ఎక్స్‌ప్రెషన్‌లో కనిపిస్తుంది. ద్వితీయార్ధంలో తనలోని యాక్షన్ కోణాన్ని రుచి చూపించింది. తల్లి పాత్రలో రాధికా శరత్ కుమార్ నటన అక్కడక్కడా నవ్వులు పూయించింది. ప్రతినాయకుడిగా బాబీ పాండ్యన్ పాత్రలో సునీల్ ఆద్యంతం సీరియస్ లుక్‌లోనే కనిపించారు. తన ఆహార్యం కొత్తగా ఉంది. జాన్ విజయ్, సూపర్ సుబ్బరాయన్, అజయ్ ఘోష్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి.

# గందరగోళంగా విష్ణు విశాల్ ఆర్యన్

తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన కథానాయకుడు విష్ణు విశాల్ కీలక పాత్రలో నటించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ 'ఆర్యన్'. ఇప్పుడు ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఓ న్యూస్ ఛానల్‌లో జరుగుతున్న ఇంటర్వ్యూకు ప్రేక్షకుడిలా హాజరవుతాడు ఆత్రేయ (సెల్వ రాఘవన్). నయన (శ్రద్ధా శ్రీనాథ్) వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఆ షోకు వచ్చిన సెలబ్రిటీని కాలిపై తుపాకీతో కాల్చి లైవ్‌లో యావత్ ప్రపంచానికి ఓ సందేశాన్ని ఇస్తాడు. తాను ఒక రచయితనని, జీవితంలో ఫెయిల్ అయినట్లు చెబుతాడు. వచ్చే ఐదు రోజుల్లో ఐదు హత్యలు చేస్తానని.. గంట ముందు వారి పేరు చెబుతానని, ఈ హత్యలను ఎవరూ ఆపలేరని చెబుతూ తనని తాను కాల్చుకుని చనిపోతాడు. దీంతో పోలీస్‌శాఖ ఈ కేసును సీరియస్‌గా తీసుకుంటుంది. ఆత్రేయ చెప్పిన వాళ్ళెవరో కనిపెట్టి కాపాడాలని భావిస్తుంది. పనిలో నిజాయతీగా ఉండే పోలీస్ ఆఫీసర్ నంది (విష్ణు విశాల్)కి ఈ బాధ్యతలు అప్పగిస్తుంది. చనిపోయిన తర్వాత కూడా ఆత్రేయ వరుస హత్యలు ఎలా చేశాడు? వాటిని అడ్డుకునేందుకు నంది అతడి టీమ్ ఏం చేసింది? ఈ క్రమంలో వాళ్లకు ఎదురైన సవాళ్లు ఏంటి? కేవలం ఐదుగురినే హత్య చేయడంలో ఆంతర్యం ఏంటన్నది కథ. భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులను విశేషంగా అలరిస్తాయి మర్డర్ మిస్టరీ థ్రిల్లర్స్. హత్యలను ఛేదించడానికి లేదా సీరియల్ కిల్లర్ నుంచి వాటిని తప్పించడానికి కథానాయకుడు చేసే సాహసాలు, వేసే ఎత్తులు, పైఎత్తులు అన్నీ అలరిస్తాయి. 'ఆర్యన్' విషయంలో దర్శకుడు కొంతవరకూ సఫలం అయ్యారు. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా 'ఆర్యన్'ను ఆరంభించిన తీరు మెప్పిస్తుంది. అసలు చనిపోయిన వ్యక్తి మిగిలిన నలుగురిని ఎలా చంపుతాడా? అన్న ఆసక్తి సినిమా చూసే ప్రేక్షకుడిలో కలుగుతుంది. అదే సినిమా చూసేలా ప్రేక్షకుడిని సమాయత్తం చేస్తుంది.ఆత్రేయ సవాల్‌ను స్వీకరిస్తూ పోలీసులు నందిని రంగంలోకి దింపడం వెంటనే అతడు ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టడంతో కథ, కథనాలు మరింత ఆసక్తికరంగా నడుస్తాయి. ఆ తర్వాత హత్యకు గురయ్యే వ్యక్తుల వివరాలు వెల్లడించేందుకు ఆత్రేయ ఎంచుకున్న మార్గం, వాడుకున్న టెక్నాలజీ పోలీసులతో పాటు ప్రేక్షకుడినీ థ్రిల్‌కు గురిచేస్తుంది. ఈ పోలీసులు సాగించే ఇన్వెస్టిగేషన్ మాత్రం రొటీన్ ఫార్మాట్‌లో ఉంటుంది. చివరిగా పోలీస్ ఆఫీసర్ నంది పేరును ఆత్రేయ ప్రస్తావించడంతో కథ ఒక్కసారిగా ఆసక్తికరంగా మారుతుంది.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu… EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.